# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడుపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 221, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం -06 - డిసెంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## మరో మహమ్మారి.. 15 మందిని కబళించిన 'బ్లీడింగ్ ఐ'



బ్లీడింగ్ వైరస్ అనేది 50శాతం మరణాల రేటుతో తీవ్రమైన వ్యాధుల కేటగిరీలో ఉంది

బ్లీడింగ్ ఐ వైరస్ సోకినప్పుడు తొలి లక్షణాలు రెండు నుండి 21 రోజుల తర్వాత కనిపిస్తాయి

వ్యాధి సోకిన గబ్బిలాల ద్వారా లేదా వైరస్ సోకిన వ్యక్తుల ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందే ప్రమాదం ఉంది

నేషనల్ డెస్క్: కరోనా మహమ్మారి తరువాత ప్రపంచంలో వ్యాధుల భయం మరింతగా పెరిగింది. ప్రస్తుతం మార్బర్గ్, ఎంపాక్స్ వైరస్‌లు ప్రపంచవ్యాప్తంగా వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి.

## పీఎస్ఎల్వీ సీ-59 సూపర్ సక్సెస్.. సూర్యుడి సీక్రెట్స్ తెలిసినట్లే..



యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ఉపగ్రహాలను మోసుకెళ్లిన రాకెట్

ఈ సాయంత్రం 4.04 గంటలకు ముగిసిన కౌంట్ డౌన్

నిప్పులు చిమ్ముతూ రోదసికి ఎగిసిన పీఎస్ఎల్వీ-సి59

న్యూఢిల్లీ,: పీఎస్ఎల్వి సి-59 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. శ్రీహరి కోట నుంచి ఇస్రో చేసిన ఈ రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్ అయ్యింది. ప్రోబా-3 ఉపగ్రహాలను కక్ష్యలోకి విజయవంతంగా పంపింది. ఈ ప్రోబా-3ని యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ రూపొందించింది.

## రైలు ప్రయాణికులకు గుడ్ న్యూస్... 'జనరల్' కష్టాలు ఇలా తీరబోతున్నాయి!



రైళ్లలో పేదలు ప్రయాణించే జనరల్ బోగీల విషయంలో దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం

ప్రతీ రోజు అదనంగా సుమారు 70 వేల మంది ప్రయాణికులు జనరల్ బోగీల్లో ప్రయాణించేందుకు ఆస్కారం ఉంటుంది

న్యూఢిల్లీ,: భారతదేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ వ్యవస్థ అయిన రైల్వేస్ లో ప్రతీ రోజు భారీ సంఖ్యలో

## ఎన్‌వోసీల జారీపై ఏపీ హోంమంత్రి అనిత సీరియస్



అగ్నిమాపక శాఖ యథేచ్ఛగా నిరభ్యంతర పత్రాల (ఎన్‌వోసీ)జారీ

ఎన్‌వోసీల జారీలో అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేదిలేదన్న హోంమంత్రి

అగ్నిమాపక శాఖ అధికారులతో సమీక్షలో మంత్రి అనిత హెచ్చరికలు

## పురుషులకు కూడా నెలసరి వస్తే అప్పుడు తెలిసేది.. మధ్యప్రదేశ్ హైకోర్టు వైఖరిపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



- ఆశించిన స్థాయిలో పనితీరు లేదన్న కారణంతో ఆరుగురు మహిళా సివిల్ జడ్జ్‌ల తొలగింపు
- తిరిగి నలుగురిని విధుల్లోకి తీసుకున్న హైకోర్టు
- గర్భ విచ్ఛిత్తి జరిగిందని చెప్పినా పట్టించుకోని హైకోర్టు
- హైకోర్టుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీం ధర్మాసనం

న్యూఢిల్లీ,: ఆశించిన స్థాయిలో పనితీరు లేదన్న కారణంతో గతేడాది ఆరుగురు మహిళా సివిల్ జడ్జ్‌లను మధ్యప్రదేశ్ హైకోర్టు విధుల నుంచి తొలగించింది. వారిలో నలుగురిని మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని హైకోర్టు పూర్తిస్థాయి ధర్మాసనం నిర్ణయించగా, మిగతా ఇద్దరికి మాత్రం నిరాశే ఎదురైంది. ఇద్దరిలో ఒక న్యాయమూర్తి తనకు గర్భస్రావం అయిందని, తన సోదరుడు క్యాన్సర్‌తో బాధపడు తున్నాడని చెబుతూ వివరణ ఇచ్చినప్పటికీ హైకోర్టులో ఆమెకు ఉపశమనం లభించలేదు.

## మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఏపీ ప్రభుత్వం గూగుల్ మధ్య కీలక ఒప్పందం



### టెక్నాలజీ అందిపుచ్చుకోవడంలో ఏపీ కీలక ముందుడుగు

### నారా లోకేశ్ చొరవతో రాష్ట్రానికి మరింత మెరుగైన ఏఐ సాంకేతికత

### ముందుకొచ్చిన గూగుల్ – కుదిరిన ఎంవోయూ

అమరావతి,: ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగంలో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన తొలి అడుగు వేసింది. ఏఐ రంగంలో అధునాతన ఆవిష్కరణల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో గూగుల్ మ్యాప్స్ ఇండియా జనరల్ మేనేజర్ లలితా రమణి, ఏపీ రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ సచివాలయంలో ఎంవోయూ కుదుర్చుకున్నారు.

## జగన్ కి నో చాన్స్ అంటున్న బాబు



- సూపర్ సిక్స్ హామీలు అన్నీ కూడా వరసబెట్టి అమలు చేయాలని బాబు
- మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం అన్నది కూడా దీపావళి నుంచి స్టార్ట్ చేశారు
- బాబు ట్రాక్ రికార్డు చూసినా అభివృద్ధికి పెద్ద పీట వేస్తారు

అమరావతి,: ఏపీలో వైసీపీకి ఎట్టి పరిస్థితుల్లోనూ చాన్స్ ఇచ్చేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అంటున్నారు. ఏపీలో వైసీపీకి ఎట్టి పరిస్థితుల్లోనూ చాన్స్ ఇచ్చేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అంటున్నారు. ఆయన గతాన్ని నుంచి అనేక పాఠాలను నేర్చుకుంటున్నారు. అందుకే ఎక్కడా తప్పులు జరగకుండా చూసుకుంటున్నారు. 2014 నుంచి 2019 మధ్యలో బాబు కొన్ని హామీలను అమలు చేయలేక పోయి ఉండవచ్చు. కానీ ఈసారి మాత్రం కచ్చితంగా అన్ని హామీలను కాస్తా ముందూ వెనకా అయినా నెరవేర్చాలని గట్టి పట్టుదలలో ఉన్నారని అంటున్నారు. వైసీపీకి ఏ విధంగానూ పొలిటికల్ అడ్వాంటేజ్ కలగకుండా చూడాలన్నదే బాబు పంతం అని అంటున్నారు. ఇక వైసీపీ విషయం చూస్తే సంక్షేమ పథలాలను చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయలేదని అదే చివరికి వారికి వ్యతిరేకంగా తమకు అనుకూలంగా మారు తుందని లెక్క వేసుకుంటోంది. జగన్ తరచూ పార్టీ సమావేశాలలో సూపర్ సిక్సూ లేదు సెవెనూ లేదని సెటైర్లు వేస్తూంటారు.

## పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్ కింద కేసులు



- ఉత్తరాంధ్ర జిల్లాల జాయింట్ కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో మంత్రి సమీక్ష
- రేషన్ బియ్యం విషయంలో అక్రమాలపై ఎట్టిపరిస్థితుల్లో వెనక్కి తగ్గొద్దని సూచన
- నేర తీవ్రతను బట్టి పీడీ యాక్ట్ కింద కేసులు పెట్టాలని ఆదేశం
- 6(ఏ) కేసులు, సీజ్ చేసే విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని స్పష్టీకరణ

## ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది



అమరావతి,: ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరునెలలైన సందర్భంగా ప్రభుత్వ తప్పిదాలను, ఎన్నికల హామీలు విస్మరించడాన్ని జనంలోకి తీసుకెళ్లేందుకు వైసీపీ అధినేత జగన్ సిద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా వచ్చే ఏడాది సంక్రాంతి తర్వాత జిల్లాల్లో టూర్ ప్రారంభిస్తానని ఇప్పటికే ఆయన ప్రకటించారు. ఇవాళ శ్రీకాకుళం జిల్లాకు చెందిన పార్టీ నేతలతో జరిగిన భేటీలో జగన్ ఈ టూర్ పై మరిన్ని వివరాలు వెల్లడించారు.

## తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్‌కు షాక్..




కాంగ్రెస్ పాలన పట్ల ఆకర్షితులవుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

హరీష్ రావు అరెస్ట్‌పై మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

ఇరు పార్టీలకు చెందిన ఇద్దరు కీలక నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

హైదరాబాద్,: తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు షాక్ ఇచ్చారు ఆ పార్టీ నేతలు. ఇరు పార్టీలకు చెందిన ఇద్దరు కీలక నేతలు గురువారం నాడు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్‌ను ఆహ్వానిస్తాం

### కేసీఆర్.. మీ చతురతతో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టండి

- కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ని కూడా ఆహ్వానిస్తామన్న ముఖ్యమంత్రి
- ప్రభుత్వం అంటే 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాత్రమే కాదని వ్యాఖ్య
- 7, 8, 9 తేదీల్లో ట్యాంక్ బండ్ ప్రాంతంలో పండుగ వాతావరణం ఉంటుంది
- పేదలకు భూములపై హక్కు కల్పించింది ఇందిరమ్మే
- కేసీఆర్ సభకు వచ్చి సూచనలివ్వాలని విజ్ఞప్తి




హైదరాబాద్,: తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆహ్వానిస్తామని, మంత్రి పొన్నం ప్రభాకర్ వెళ్లి ఆయనను ఆహ్వానిస్తారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ని కూడా ఆహ్వానిస్తామన్నారు.

## ఇది ప్రజాస్వామ్య పాలన కాదు.. రాక్షస పాలన..!




- కొన్ని గంటలుగా గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లోనే హరీశ్ రావు
- కౌశిక్ రెడ్డి నివాసానికి వచ్చిన హరీశ్ రావును అదుపులోకి తీసుకున్న పోలీసులు
- గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ కార్యకర్తల ఆందోళన
- సీనియర్ నేతల అరెస్టును ఖండించిన కవిత

హైదరాబాద్,: మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు మూడు గంటలకు పైగా గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లోనే ఉన్నారు. దాంతో, హరీశ్ రావును అరెస్ట్ చేశారని భావిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్‌కు తరలి వచ్చారు. హరీశ్ రావును తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఖబడ్దార్ రేవంత్ రెడ్డి... జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. సీఐని అడ్డగించి, బెదిరించిన కేసులో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు.

## పీఎస్ఎల్‌వీ సీ-59 సూపర్ సక్సెస్.. సూర్యుడి సీక్రెట్స్ తెలిసినట్లే..

మొదటి పేజి తరువాయి

ప్రోబా-3 ఉపగ్రహాలను కక్ష్యలోకి విజయవంతంగా పంపింది. ఈ ప్రోబా-3ని యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ రూపొందించింది. సూర్యుడిపై పరిశోధలనకు గానూ ఈ ప్రోబా-3 ఉపయోగపడనుంది. ఈ ఉపగ్రహాలు సూర్యకిరణాలపై మరింత డెప్త్‌గా అధ్యయనం చేయనున్నాయి. కరోనా పరిశీలనలో ఇబ్బందులను అధిగమించేలా ఈ ఉపగ్రహాలను రూపొందించారు శాస్త్రవేత్తలు. వాస్తవానికి బుధవారం సాయంత్రం 4:08 గంటలకు ప్రయోగించాల్సిన పీఎస్ఎల్వీ సీ-59 రాకెట్ ప్రయోగం వాయిదా పడింది. నిన్న మధ్యాహ్నం 2:38 నిమిషాలకు శ్రీహరికోట సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్‌లో దీనికి కౌంట్ డౌన్ మొదలైంది. ఇంతలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఈ ప్రయోగాన్ని గురువారానికి వాయిదా వేశారు. గురువారం సాయంత్రం 4:12 గంటలకు ఇస్రో ఈ రాకెట్‌ను ప్రయోగించింది. పీఎస్ఎల్వీ సి-59 ద్వారా మూడు ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చింది. యూరోపియన్ స్పేష్ ఏజెన్సీ.. ప్రోబా-3ని రూపొందించంది. ఈ మిషన్ ద్వారా రెండు ఉపగ్రహాలను నింగిలోకి పంపించారు. వీటిని ఒకే కక్ష్యంలో ఏర్పాటు చేశారు. ఇది భూమి నుంచి 60 వేల కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా సూర్యడి బాహ్య వాతావరణమైన కరోనాపై కీలక పరిశోధనలు జరపనున్నారు. దీనిపై నిఘా పెట్టడం ద్వారా ఎప్పటికప్పుడు అప్ డేట్స్ తెలుసుకోనున్నారు. ఈ రెండు ఉపగ్రహాలు పరస్పర సమన్వయంతో ఒకే భూ కక్ష్యలో పయనిస్తుంటాయి. భవిష్యత్తులో కృత్రిమ సూర్యుడిని సృష్టించడం వంటి ప్రయోగాలకు కూడా ఈ ఉపగ్రహాలు కీలకం కానున్నాయి.

## రైలు ప్రయాణికులకు గుడ్ న్యూస్... ‘జనరల్’ కష్టాలు ఇలా తీరబోతున్నాయి!

మొదటి పేజి తరువాయి

**న్యూఢిల్లీ,:** భారతదేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ వ్యవస్థ అయిన రైల్వేస్ లో ప్రతీ రోజు భారీ సంఖ్యలో ప్రయాణాలు చేస్తారనేది తెలిసిన విషయమే! భారతదేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ వ్యవస్థ అయిన రైల్వేస్ లో ప్రతీ రోజు భారీ సంఖ్యలో ప్రయాణాలు చేస్తారనేది తెలిసిన విషయమే! ఈ విషయంలో రిజర్వేషన్స్ ఉన్నవాళ్ల సంగతి కాసేపు పక్కనపెడితే.. ఎక్కువగా పేదలు ప్రయణించే, అత్యవసర పరిస్థితులుల్లో దాదాపు అందరూ ప్రయాణించే జనరల్ బోగీల్లో కష్టాల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. జనరల్ బోగీల్లో ప్రయాణికులు పడే అగచాట్ల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే.. ఒకసారి అనుభవిస్తే తెలుస్తుందని చెబుతారు. అయినప్పటికీ వాటి సంఖ్య మాత్రం పెరగదు! పేదలంటే చిన్న చూపా.. లేక, ఆదాయం తక్కువనే ఆలోచనా అనే చర్చా తెరపైకి వస్తుంటుంది. ఈ సమయంలో దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. అవును... రైళ్లలో పేదలు ప్రయాణించే జనరల్ బోగీల విషయంలో దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా... ఎక్స్ ప్రెస్, సూపర్ ఫాస్ట్ రైళ్లలో జనరల్ బోగీల సంఖ్యను దశలవారీగా పెంచుతున్నట్లు తెలిపింది. రెండే జనరల్ కోచ్ లు ఉన్న రైళ్లలో ఆ సంఖ్యను నాలుగుకు చేరుస్తున్నట్లు పేర్కొంది. ఇది కచ్చితంగా గుడ్ న్యూస్ అనే చెప్పాలి! ఇలా కొత్తగా ఏర్పాటు చేయబోతున్న జనరల్ బోగీలను ఎల్.హెచ్.బీ. పరిజ్ఞానంతో తయారు చేసినవని చెబుతున్నారు. పాత తరం ఐ.ఎస్..ఎఫ్. బోగీల్లో 90 సీట్లు ఉంటే.. ఎల్.హెచ్.బీ. బోగీల్లో సీట్ల సంఖ్య 100 ఉంటుంది. ఇలా వీటిలో ఎక్కువ మంది ప్రయాణించడానికి వీలు ఉండటంతో పాటు.. ప్రమాదాలు జరిగినప్పుడు తక్కువ నష్టం ఉంటుందని అంటున్నారు.వాస్తవానికి ఏసీ, స్లీపర్ క్లాసుల్లో ఈ ఎల్.హెచ్.బీ. బోగీలను ప్రవేశపెడుతున్నారు. ఈ క్రమంలో తాజాగా జనరల్ క్లాస్ లోనూ ఎల్.హెచ్.బీ. కోచ్ లు అందుబాటులోకి తేనున్నారు. ఇప్పటికే జోన్ పరిధిలో 19 ఎక్స్ ప్రెస్ రాళ్లకు 66 ఎల్.హెచ్.బీ. కోచ్ లను ప్రవేశపెట్టగా.. మరో 21 రైళ్లకు 80 బోగీలు అందుబాటులోకి వస్తాయని అంటున్నారు! ఈ సందర్భంగా స్పందించిన దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ... రైల్వే శాఖ దేశవ్యాప్తంగా 370 రైళ్లలో అదనంగా ఎల్.హెచ్.బీ. బోగీలను దశలవారీగా జత చేస్తోందని తెలిపారు! ఫలితంగా.. ప్రతీ రోజు అదనంగా సుమారు 70 వేల మంది ప్రయాణికులు జనరల్ బోగీల్లో ప్రయాణించేందుకు ఆస్కారం ఉంటుందని తెలిపారు.

## ఇది ప్రజాస్వామ్య పాలన కాదు.. రాక్షస పాలన..!

మొదటి పేజి తరువాయి

సీఐని అడ్డగించి, బెదిరించిన కేసులో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో హరీశ్ రావు ఆయన ఇంటికి వెళ్లారు. ఈ సమయంలో పోలీసులు హరీశ్ రావును అదుపులోకి తీసుకొని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హరీశ్ రావును జీపు ఎక్కిస్తున్న సమయంలో పోలీసులతో వాగ్వాదం జరిగింది. హరీశ్ రావును గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ తీసుకెళ్లారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో హరీశ్ రావుతో పాటు ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, కేపీ వివేకానంద, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఎక్స్ వేదికగా హరీశ్ రావు ఆగ్రహం

కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు ఎక్స్ వేదికగా నిప్పులు చెరిగారు. ఇది ప్రజాస్వామ్య పాలన కాదు... రాక్షస పాలన అని మండిపడ్డారు. “ఇందిరమ్మ రాజ్యమా...? ఎమర్జెన్సీ పాలనా? ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళితే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కేసు బనాయించారు. ఉదయాన్నే పదుల సంఖ్యలో పోలీసులు ఎమ్మెల్యే ఇంటి మీదకు వచ్చి అక్రమ అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. ఈ దుర్మార్గాన్ని ప్రశ్నిస్తే, నాపై, బీఆర్ఎస్ నాయకులపై దుర్మార్గంగా ప్రవర్తించారు. అక్రమ అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కి తరలిస్తున్నారు” అంటూ రాసుకొచ్చారు. అడిగితే అరెస్టులు, ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నారని రేవంత్ రెడ్డిపై ఆరోపణలు చేశారు. నీ పిట్ట బెదిరింపులకు, అక్రమ కేసులకు భయపడే వాళ్ళం కాదు... తెలంగాణ సమాజమే నీకు బుద్ధి చెబుతుందని హెచ్చరించారు.

అరెస్టును ఖండించిన కవిత

బీఆర్ఎస్ నేతల అరెస్టులపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. ఇది ప్రజా పాలన కాదు.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన అని మండిపడ్డారు. తమ పార్టీకి చెందిన సీనియర్ నేతల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అక్రమంగా అరెస్ట్ చేసిన తమ పార్టీ నేతలను తక్షణమే విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీని ఆమె డిమాండ్ చేశారు.

## ఎన్‌వోసీల జారీపై ఏపీ హోంమంత్రి అనిత సీరియస్

మొదటి పేజి తరువాయి

**అమరావతి,:** ఏపీలో నేషనల్ బిల్డింగ్ కోడ్ మార్గదర్శకాలు, భద్రత ప్రమాణాలు పాటించని భవనాలకు అగ్నిమాపక శాఖ అధికారులు యథేచ్ఛగా నిరభ్యంతర పత్రాలు (ఎన్‌వోసీ) జారీ చేస్తున్నారు. సరైన తనిఖీలు లేకుండా దాదాపు 2,500లకుపైగా భవనాలకు ఎన్‌వోసీలు జారీ చేసినట్లుగా తెలుస్తోంది. దీంతో అధికారుల తీరుపై ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో అగ్నిమాపక, జైళ్లు, విపత్తుల నిర్వహణ శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అధికారుల తీరు మార్చుకోవాలని సూచించారు. ఎన్‌వోసీల జారీలో అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. త్వరలో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. అప్పటిలోగా అధికారుల పరిస్థితి మారకపోతే కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి హెచ్చరించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఇదే క్రమంలో బాధిత పోలీసు కుటుంబాలకు తీపి కబురు చెప్పారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు అందించే తక్షణ సాయాన్ని ప్రభుత్వం లక్షకు పెంచినట్లు మంత్రి అనిత వెల్లడించారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు లేదా ఆకస్మికంగా లేదా అనారోగ్యంతో మృతి చెందిన పోలీసు కుటుంబాలకు ప్రస్తుతం ఇస్తున్న రూ.25 వేల సాయాన్ని లక్షకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు.

## పురుషులకు కూడా నెలసరి వస్తే అప్పుడు తెలిసేది.. మధ్యప్రదేశ్ హైకోర్టు వైఖరిపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

ఇద్దరిలో ఒక న్యాయమూర్తి తనకు గర్భస్రావం అయిందని, తన సోదరుడు క్యాన్సర్‌తో బాధపడుతున్నాడని చెబుతూ వివరణ ఇచ్చినప్పటికీ హైకోర్టులో ఆమెకు ఉపశమనం లభించలేదు. దీంతో ఈ కేసును సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది. తాజాగా ఈ కేసును విచారించిన జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎన్ కోటీశ్వర్‌సింగ్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం హైకోర్టు వైఖరిని తీవ్రంగా తప్పుబట్టింది. గర్భస్రావం కారణంగా మహిళా న్యాయమూర్తి అనుభవించిన మానసిక, శారీరక క్షోభను హైకోర్టు విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. పురుషులకు కూడా నెలసరి వస్తే అప్పుడు వారి బాధ తెలిసేదని వ్యాఖ్యానించింది. ఆమెకు గర్భవిచ్ఛిత్తి జరగడంతో ఆమె మానసికంగా, శారీరకంగా ఎంతో వేదనకు గురయ్యే అవకాశం ఉందని, పురుషులకు కూడా రుతుక్రమం వస్తే సమస్య ఏంటనేది తెలిసేదని పేర్కొంది. ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోకుండా కేవలం పనితీరు ఆధారంగా ఆమెను తొలగిస్తూ హైకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని జస్టిస్ బీవీ నాగరత్న తప్పుబట్టారు. అటువంటి ప్రమాణాలే పురుష న్యాయమూర్తులకూ ఉండాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. సివిల్ జడ్జిల తొలగింపు విధివిధానాలపై వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను ఈ నెల 12కు వాయిదా వేసింది.

## పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్ కింద కేసులు

హైదరాబాద్: పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. ఉత్తరాంధ్ర జిల్లాల జాయింట్ కలెక్టర్లు, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల అధికారులతో మంత్రి ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి నాదెండ్ల కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా రేషన్ బియ్యం విషయంలో అక్రమాలపై ఎట్టిపరిస్థితుల్లో వెనక్కి తగ్గొద్దని అధికారులకు సూచించారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై నేర తీవ్రతను బట్టి పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. 6(ఏ) కేసులు, సీజ్ చేసే విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని స్పష్టం చేశారు. అలాగే జిల్లాల్లో ధాన్యం సేకరణ, సమస్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇక ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 1.61 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# మరో మహమ్మారి.. 15 మందిని కబళించిన ‘బ్లీడింగ్ ఐ’

మొదటి పేజి తరువాయి

నేషనల్ డెస్క్: కరోనా మహమ్మారి తరువాత ప్రపంచంలో వ్యాధుల భయం మరింతగా పెరిగింది. ప్రస్తుతం మార్బర్గ్, ఎంపాక్స్ వైరస్‌లు ప్రపంచవ్యాప్తంగా వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. 17 దేశాలను అమితంగా ప్రభావితం చేస్తున్నాయి. మార్బర్గ్ వైరస్‌ను ‘బ్లీడింగ్ ఐ’ వైరస్ అని కూడా అంటారు. ఆఫ్రికా దేశమైన రువాండాలో ఈ వైరస్ కారణంగా 15 మంది మృత్యువాత పడ్డారు. కొన్నివందల మంది ఈ వైరస్ కారణంగా అనారోగ్యం బారినపడి, ప్రాణాలతో పోరాడుతున్నారు.

తీవ్రమైన వ్యాధుల కేటగిరీలో..

ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపిన వివరాల ప్రకారం బ్లీడింగ్ వైరస్ అనేది 50శాతం మరణాల రేటుతో తీవ్రమైన వ్యాధుల కేటగిరీలో ఉంది. ఈ వైరస్ రువాండాలో విధ్వంసం సృష్టిస్తూ, ?ప్రపంచదేశాలను వణికిస్తోంది. మార్బర్గ్ వైరస్ కారణంగా కళ్ల నుంచి రక్తస్రావం అవుతుంది. అందుకే దీనిని ‘బ్లీడింగ్ ఐ’ అని పిలుస్తున్నారు. ఇప్పటికే ఇతర వైరస్‌ల వ్యాప్తితో పోరాడుతున్న ఆఫ్రికా దేశాలను ఈ కొత్త వైరస్ ఇప్పుడు చుట్టుముట్టింది.

లక్షణాలివే..

బ్లీడింగ్ ఐ వైరస్ సోకినప్పుడు తొలి లక్షణాలు రెండు నుండి 21 రోజుల తర్వాత కనిపిస్తాయి. ముందుగా జ్వరం, తీవ్రమైన తలనొప్పి, విపరీతమైన అలసట, శరీర నొప్పులు, కండరాల నొప్పులు బాధిస్తాయి. తరువాత అతిసారం, వికారం, వాంతులు, దురద, దద్దుర్లు తదితర లక్షణాలు కనిపిస్తాయి. వీటి తరువాత ముక్కు, పంటిచిగుళ్ళు, కళ్ళు, నోరు, చెవుల నుండి రక్తస్రావం అవుతుంది. అలాగే వాంతులు, మలంలో రక్తం, అంతర్గత రక్తస్రావం, వృషణాల వాపు మొదలైన లక్షణాలు కనిపిస్తాయి. తరువాత బ్లీడింగ్ ఐ వైరస్ బాధితునికి ప్రాణాంతకంగా మారుతుంది.

### కరోనా కంటే ప్రమాదకరం

ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపిన వివరాల ప్రకారం గనులు లేదా గుహలలో ఎక్కువ కాలం నివసించే వ్యక్తులలో మార్బర్గ్ వైరస్ ముప్పు ఎక్కువగా కనిపిస్తుంది. ఈ ప్రదేశాలలో గబ్బిలాలు నివసిస్తాయి. ఇవి ఈ వైరస్‌కు ప్రధాన కారకంగా గుర్తించారు. కరోనా కంటే మార్బర్గ్ వైరస్ చాలా ప్రమాదకరమైనదని పలు నివేదికలు చెబుతున్నాయి. వ్యాధి సోకిన గబ్బిలాల ద్వారా లేదా వైరస్ సోకిన వ్యక్తుల ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందే ప్రమాదం ఉంది. ఈ వైరస్ రక్తనాళాలను దెబ్బతీస్తుంది. ఈ వైరస్‌కు ఎటువంటి మందులు లేవు. నివారణ చర్యలే మార్గమని వైద్యులు సూచిస్తున్నారు.

## తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్‌కు షాక్..

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్,: తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు షాక్ ఇచ్చారు ఆ పార్టీ నేతలు. ఇరు పార్టీలకు చెందిన ఇద్దరు కీలక నేతలు గురువారం నాడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీజేపీ నేత, మాజీ ఎంపీ సోయం బాబురావు, బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గాంధీ భవన్‌లో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో వీరిద్దరూ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వం తీసుకున్నారు. వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు మహేష్ గౌడ్. ఈ సందర్భంగా తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. చేరికల అంశంపై హాట్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్‌లో చేరుతామంటూ సంప్రదింపులు చేస్తున్నారని తెలిపారు. శుభ ముహూర్తం చూసుకుని కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వస్తారని మహేష్ గౌడ్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులకు వ్యతిరేకం అని చెప్పిన ఆయన.. కేసీఆర్ ప్రభుత్వం చేసిన ఫిరాయింపులకు, ఇప్పటి ఫిరాయింపులకు తేడా ఉందన్నారు. నాడు కేసీఆర్‌కి పూర్తి మెజార్టీ ఇచ్చినా ఫిరాయింపులు చేశారని విమర్శించారు. ప్రభుత్వాన్ని పడగొడుతాం అంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ పార్టీలోకి వచ్చారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పాలన పట్ల ఆకర్షితులవుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. తమ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ఇదే సమయంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావు అరెస్ట్‌పై మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటామంటే కుదరని చెప్పారు. తాము ఎన్నో సార్లు గృహ నిర్బంధాలకు గురయ్యామన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో నిర్బంధం ఎలా ఉండేదో హరీష్ రావు గుర్తు చేసుకోవాలని సూచించారు. అడ్డమైన బాష మాట్లాడుతాం.. అధికారులను తిడుతామంటే చట్టం తన పని తాను చేసుకొని పోతుందన్నారాయన. నిరసన తెలిపే హక్కును అడ్డుకోబోమన్నారు. హరీష్ రావు నానా యాగీ చేయాల్సిన అవసరం ఏముందని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. కేసీఆర్ ఇప్పటికైనా ఆ పార్టీ అల్లరి మూకలను కంట్రోల్ చేయాలని హితవు చెప్పారు. లేదంటే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు.

సోయం బాబురావు, ఆత్రం సక్కు కామెంట్స్..

ఈ సందర్భంగా సోయం బాబురావు మాట్లాడుతూ కీలక కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నచ్చి పార్టీలో చేరినట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి తన అభిమాన నాయకుడు అని చెప్పారు. పదేళ్లలో పరిష్కారం కాని సమస్యలన్నింటినీ రేవంత్ రెడ్డి పరిష్కరిస్తున్నారని చెప్పారు. ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీపై తాను చేసిన విమర్శలకు చింతిస్తున్నానని బాబురావు ప్రకటించారు. ఇక ఆత్రం సక్కు మాట్లాడుతూ.. ఆదివాసీల సంరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. మైదాన ప్రాంతంతో పాటు.. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటుందని, అందుకే పార్టీలోకి చేరుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలను గడపగడపకి తీసుకెళ్తానని చెప్పారు.

# తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్‌ను ఆహ్వానిస్తాం

మొదటి పేజి తరువాయి

కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ని కూడా ఆహ్వానిస్తామన్నారు. ఈ నెల 9న విగ్రహావిష్కరణ ఉంటుందన్నారు. మనలో తమిళనాడు స్ఫూర్తి లోపించిందని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం అంటే 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాత్రమే కాదని, 119 మంది ఎమ్మెల్యేలు కలిస్తేనే ప్రభుత్వం అవుతుందన్నారు. ప్రతిపక్ష నేత కుర్చీ ఖాళీగా ఉండటం రాష్ట్రానికి మంచిదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని... ఆయన తన చతురతతో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని సూచించారు. కేసీఆర్ గారూ... అసెంబ్లీ సమావేశాలకు రండి, సూచనలు ఇవ్వండని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

### మీ పిల్లలు తప్పు చేస్తే సర్ది చెప్పాలి

కుటుంబ పెద్దగా మీ పిల్లలు (బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశించి) తప్పు చేస్తే వారికి సర్ది చెప్పాలని సూచించారు. కేసీఆర్ సభకు వచ్చి పెద్దరికాన్ని నిలబెట్టుకోవాలన్నారు. కేసీఆర్ ఇష్టపడ్డా... లేకున్నా ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మంచి సంప్రదాయం ఉండేదని, సభలో కొన్ని అంశాలపై చర్చించి ఆ తర్వాత ప్రజల సమస్యలపై ప్రత్యక్షంగా అప్పటి మంత్రులను కలిసి... నిధులు రాబట్టుకునే వాళ్లమని గుర్తు చేసుకున్నారు. కానీ తెలంగాణ వచ్చాక గత పదేళ్లు అలాంటి అవకాశం లభించలేదన్నారు. కనీసం సీఎం సచివాలయానికి కూడా రాలేదన్నారు. ప్రజలు అన్నీ గమనించి బీఆర్ఎస్‌ను అధికారానికి దూరం చేశారన్నారు. ఇప్పటికైనా వారి ఆలోచన విధానంలో మార్పు రావాలన్నారు. మీ పిల్లలిద్దర్నీ మా పైకి ఉసిగొల్పి ఎందుకిలా చేస్తున్నారని ప్రశ్నించారు. తాము ఎవరినో నిందించుకుంటూ కాలం గడపడం లేదని... ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ వెళుతున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖరరెడ్డి రిప్రజెంటేషన్ ఇచ్చి సమస్యలపై చర్చించే వారని, వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు చంద్రబాబు కూడా అదే తరహాలో ప్రభుత్వానికి సూచనలు చేశారన్నారు. లోపాలను సరిదిద్దుకోవాలని ప్రతిపక్షాలు చెప్పాలన్నారు. కానీ వారు సభకే రావడం లేదన్నారు. ఈ నెల 9 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని, దీనికి సంబంధించి ఏమైనా సూచనలు ఉంటే అక్కడ చెప్పాలన్నారు. కాగా, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంటి నిర్మాణానికి ప్రతి పేదవాడికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తున్నట్లు చెప్పారు. అర్హులైన వారికే ప్రభుత్వం ఇల్లు చెందాలనేది తమ లక్ష్యమన్నారు.

### కేసీఆర్.. మీ చతురతతో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టండి: సీఎం రేవంత్

హైదరాబాద్: తెలంగాణలో అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ ఇళ్లు ఇస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. సొంత ఇళ్లు ఉంటే పేదలు ఆత్మగౌరవంతో, ఉన్నతంగా బతుకుతారని అన్నారు. కేంద్రం నుంచి మరిన్ని నిధులు తీసుకొచ్చి పేదలకు ఇళ్లు కట్టిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణ సచివాలయంలో ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ ప్రారంభ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఇళ్లకు సంబంధించి విధి విధానాలు సరళీకృతం చేస్తూ యాప్ రూపొందించాం. ఈ యాప్ ద్వారా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుంది. ఐటీడీఏ ప్రాంతాల్లో కోటాతో సంబంధం లేకుండా జనాభా ప్రాతిపదికన ఇళ్ల ప్రక్రియ జరుగుతుంది. ఇందిరమ్మ ఇళ్లపై ఉన్న లోన్స్ తీర్చాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం ద్వారా 7 వేల మందికి రుణ విముక్తి కలుగుతుంది. అర్హుల జాబితాను తయారు చేసి కేంద్రానికి పంపుతాం. మొదటి ఏడాది ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లను పంపిణీ చేయబోతున్నాం. 3500 ఇండ్లతో సంబంధం లేకుండా ఆదివాసులకు ప్రత్యేక కోటా ఉంటుంది. 2004 నుంచి 14 వరకు వైఎస్సార్ హయంలో 25లక్షల 4వేల ఇండ్లను పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ జరిగింది. ప్రతీ మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ కట్టబోతున్నాం ప్రజలు వచ్చి చూడవచ్చు. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి తెలంగాణ తల్లి విగ్రహం ప్రారంభానికి ఆహ్వానం పంపుతున్నాం. పొన్నం ప్రభాకర్ వెళ్లి వారిని పిలుస్తారు. కేసీఆర్‌కు కూడా ఆహ్వానం పంపిస్తున్నాం. 7, 8, 9 తేదీల్లో ట్యాంక్ బండ్ ప్రాంతంలో పండుగ వాతావరణం ఉంటుంది. పేదలకు భూములపై హక్కు కల్పించింది ఇందిరమ్మే. ఏ ఊరికి వెళ్లినా ఇందిరమ్మ కాలనీ ఉంటుంది. రుణ విముక్తి చేయడం ద్వారా పేదలకు ఇళ్లపై హక్కు కల్పించాం. కేంద్రం నుంచి మరిన్ని నిధులు తీసుకొచ్చి పేదలకు ఇళు కట్టిస్తాం. కేసీఆర్ రద్దు చేసిన హౌసింగ్ బోర్డును పునరుద్ధరిస్తాం. బీఆర్ఎస్ ప్రాధాన్యత వారి సొంత భవనాలు, పార్టీ కార్యాలయాలే. బీఆర్ఎస్ పాలనలో బస్తీ బస్తీలో బెల్టు షాపులు ఉండేవి. రూ.16వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ ఏర్పడితే ఇప్పుడు పరిస్థితేంటి?. బీఆర్ఎస్ పాలనలో వేల ఎకరాలు అప్పనంగా అమ్మేశారు. అద్భుతంగా ఉపన్యాసాలు ఇచ్చారు తప్ప ఇళ్లను ఇవ్వలేదు. ప్రతిపక్షాలు మాకు సహకరించాలి.. సూచనలు చేయాలి. కేసీఆర్ మీ పెద్దరికాన్ని నిలబెట్టుకోండి.. మాకు సూచనలు ఇవ్వండి. తెలంగాణ రైజింగ్ అని మనం అనకూడదా?. మీ చతురత చూపించి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టండి’ అంటూ కామెంట్స్ చేశారు.

## మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఏపీ ప్రభుత్వం గూగుల్ మధ్య కీలక ఒప్పందం

రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో గూగుల్ మ్యాప్స్ ఇండియా జనరల్ మేనేజర్ లలితా రమణి, ఏపీ రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ సచివాలయంలో ఎంవోయూ కుదుర్చుకున్నారు.

### ఈజ్ ఆఫ్ లివింగ్ మా ప్రభుత్వ లక్ష్యం: మంత్రి నారా లోకేశ్

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... ఈజ్ ఆఫ్ లివింగ్ తమ ప్రభుత్వ విధానమని తెలిపారు. దైనందిన జీవితంలో ప్రజలు తమకు అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్లు, సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారికి అందుబాటులో ఉండే సెల్ ఫోన్ వంటి సాధనం ద్వారా ఆయా సేవలను అందుబాటులోకి తేవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. యువతకు ఏఐ ఆధారిత భవిష్యత్ అవకాశాలను కల్పించేందుకు గూగుల్ సంస్థ ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు. అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని తెలిపారు. గూగుల్ తో తాము చేసుకున్న ఒప్పందం ద్వారా ఏఐ రంగంలో ఆంధ్రప్రదేశ్ దూసుకుపోవడంతోపాటు యువతకు అంతర్జాతీయస్థాయి నైపుణ్య శిక్షణ లభిస్తుందని, తద్వారా అపారమైన అవకాశాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

చంద్రబాబు ఆలోచనల అమలుకు దోహదం: గూగుల్ మ్యాప్స్ జీఎం రమణి

పరిపాలన వ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ను ఉపయోగించడం ద్వారా ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందించాలన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనా విధానానికి అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకుంటున్నామని గూగుల్ మ్యాప్స్ జనరల్ మేనేజర్ లలితా రమణి తెలిపారు. తాము ఏపీ ప్రభుత్వంతో కలిసి చేపట్టే కార్యక్రమాలు భవిష్యత్తు ఏఐ ఆధారిత సేవల్లో సాధికారిత సాధించడానికి ఆలంబనగా నిలుస్తాయని అన్నారు. ఏఐ ద్వారా సమాజానికి సానుకూల ప్రయోజనాలను పెంచడానికి గూగుల్ కట్టుబడి ఉంది.

### గూగుల్ ఒప్పందంలోని కీలకాంశాలు

విద్య, నైపుణ్యాభివృద్ధి: విద్యార్థులు, డెవలపర్లకు ఏఐ ఆధారిత నైపుణ్యాల కోసం 10 వేల మందికి గూగుల్ ఎసెన్షియల్ పేరుతో నైపుణ్య శిక్షణ కోర్సు అందిస్తుంది. రోజువారీ జీవితంలో ఏఐ ని ఎలా ఉపయోగించాలి, ఏఐ ద్వారా ఉత్పాదకత, సామర్థ్యాన్ని పెంచడం వంటివి ఈ కోర్సులో అంతర్భాగంగా ఉంటాయి. సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్ జనరేటివ్ ఏఐ వంటి రంగాల్లో గూగుల్ క్లౌడ్ సర్టిఫికేషన్లు, స్కిల్ బ్యాడ్జ్‌లను గూగుల్ అందజేస్తుంది. ప్రభుత్వ ఏజెన్సీల కోసం స్కిల్లింగ్ ప్రోగ్రామ్‌లను అందించడానికి ప్రభుత్వంతో గూగుల్ క్లౌడ్ సహకరిస్తుంది. కంప్యూటర్ సైన్స్ విద్యకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా అధ్యాపకులకు గూగుల్ సాంకేతిక మద్దతును అందిస్తుంది. స్కిల్లింగ్ ఇనిషియేటివ్‌లలో గూగుల్ డెవలపర్ కమ్యూనిటీ ప్రోగ్రామ్‌లు, ఆండ్రాయిడ్, యాప్ స్కిల్లింగ్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్‌లకు గూగుల్ ద్వారా యాక్సెస్ లభిస్తుంది.

స్టార్టప్ ఎకోసిస్టమ్ ఎనేబుల్ మెంట్: ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించడం, మెంటర్‌షిప్, నెట్‌వర్కింగ్ అవకాశాలను అందించడం, స్టార్టప్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్‌ల కోసం గూగుల్ కి యాక్సెస్‌ని అందిస్తుంది. ఇందుకోసం గూగుల్ సంస్థ ఆంధ్రప్రదేశ్ స్టార్టప్ ఎకోసిస్టమ్‌తో కలిసి పనిచేస్తుంది. దీంతోపాటు అర్హత కలిగిన ఏఐ స్టార్టప్‌లు క్లౌడ్ క్రెడిట్‌లు, సాంకేతిక శిక్షణ వ్యాపార మద్దతును పొందుతాయి.

సుస్థిరత: గాలి నాణ్యత, పట్టణ ప్రణాళిక, విపత్తు నిర్వహణకు సంబంధించిన సవాళ్లను పరిష్కరించడంలో గూగుల్ ఏఐ ఆధారిత సహకారం, సేవలను అందిస్తుంది.

హెల్త్‌కేర్: నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపర్చడం, రోగి ఆరోగ్య ఫలితాలను వేగవంతం చేయడంలో ఏఐ సేవల వినియోగానికి సహకారం అందించడం, హెల్త్ ఏఐ ఇమేజింగ్ మోడల్‌లకు యాక్సెస్ అందించడం, ఎల్ఎల్ఎం లు ద్వారా హెల్త్‌కేర్ ఉత్పాదకరంలో ఏఐ అప్లికేషన్‌లను అన్వేషించడం, హెల్త్ ఏఐ డెవలపర్ ఫౌండేషన్స్ ద్వారా పరిశోధన కార్యక్రమాలకు గూగుల్ మద్దతు ఇస్తుంది.

ఏఐ పైలట్‌లు: వ్యవసాయం, ట్రాఫిక్ నిర్వహణ, వెబ్‌సైట్ ఆధునీకరణ, పౌరుల ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలలో క్లౌడ్ టెక్నాలజీ, ఏఐ ప్రయోజనాలపై కీలక రంగాలలో పైలట్ ప్రాజెక్ట్‌లకు గూగుల్ సహకరిస్తుంది.

## జగన్ కి నో చాన్స్ అంటున్న బాబు

మొదటి పేజి తరువాయి

జగన్ తరచూ పార్టీ సమావేశాలలో సూపర్ సిక్సూ లేదు సెవెనూ లేదని సెటైర్లు వేస్తూంటారు. ఇక అభివృద్ధి విషయం తీసుకుంటే టీడీపీయే అక్కడ చాంపియన్. ఆ విషయంలో టీడీపీతో వైసీపీ ఏ విధంగానూ పోటీ పడే సీన్ ఉండదని అంటున్నారు. ఉమ్మడి ఏపీలో కానీ విభజన ఏపీలో కానీ బాబు చేసిన అభివృద్ధి కనిపిస్తుంది. దాంతో పాటు బాబు ట్రాక్ రికార్డు చూసినా అభివృద్ధికి పెద్ద పీట వేస్తారు అని అంతా అంటారు. ఈ నేపధ్యంలో బాబు సంక్షేమానికి పదును పెడితే చాలు వైసీపీకి జగన్ కి మళ్లీ నో చాన్స్ అని అంటున్నారు. వైసీపీ సూపర్ సిక్స్ హామీలలో అపుడే రెండు నేరవేర్చించింది. పెన్షన్ల పెంపు చేసారు. అది కూటమి అధికారంలోకి వచ్చి మొదటి నెల నుంచే ఇస్తున్నారు. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం అన్నది కూడా దీపావళి నుంచి స్టార్ట్ చేశారు. ఇక మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని సంక్రాంతి నుంచి అమలు చేయాలని కూటమి ప్రభుత్వం గట్టి పట్టుదలతో ఉందని అంటున్నారు. దానికి సంబంధించి జనవరి మొదట్లోనే బాబు ఒక కీలక ప్రకటన చేస్తారు అని అంటున్నారు. ఉచిత బస్సు సంక్రాంతికి అంటే మహిళా లోకానికి అది అసలైన గిఫ్ట్ గా ఉంటుందని అంటున్నారు. అదే విధంగా చూస్తే రైతులకు పెట్టుబడి సాయం అన్నదాతా సుఖీభవ పేరుతో అమలు చేయాలని కూటమి నిర్ణయించింది. దానికి సంబంధించి ఎంత ఖర్చు అవుతుంది అన్నది మధింపు చేసే పనిలో ప్రస్తుతం ప్రభుత్వం ఉంది. ఆ లెక్కలు తేలాక దాని మీద కూడా కీలకమైన ప్రకటన ఉంటుందని అంటున్నారు. ఇది కూడా సంక్రాంతి కానుకగా రైతన్నలకు ఇస్తరాని అంటున్నారు. మరో వైపు తల్లికి వందనం పేరుతో ప్రతీ విద్యార్థికి ఇచ్చే పదిహేను వేల రూపాయలను కూడా విద్యా సంవత్సరం పూర్తి కాక ముందే ఇవ్వాలన్న పట్టుదలతో కూటమి ప్రభుత్వం ఉందని అంటున్నారు. మొత్తానికి చూస్తే సూపర్ సిక్స్ హామీలు అన్నీ కూడా వరసబెట్టి అమలు చేయాలని బాబు అయితే కంకణం కట్టుకున్నారని అంటున్నారు. వాటిని కనుక అమలు చేస్తే వైసీపీకి ఏ ఒక్క ఆయుధమూ ఉండదని కూడా అంటున్నారు. అపుడు ఆ పార్టీ జనంలోకి వెళ్ళినా మద్దతు అయితే దక్కే సూచనలు ఉండవని కూడా భావిస్తున్నారు. ఇలా అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ఎన్ని కష్టాలు ఎదురైఅనా కూటమి బండిని నడిపించడం ద్వారా వరస విజయాలను అందుకోవాలని బాబు మాస్టర్ ప్లాన్ తో ఉన్నారు. సో కూటమి సూపర్ సిక్స్ తో వైసీపీ క్లీన్ బౌల్డ్ అవుతుందా లేదా అన్నది చూడాల్సి ఉంది.

## పభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది



మొదటి పేజి తరువాయి

ఇవాళ శ్రీకాకుళం జిల్లాకు చెందిన పార్టీ నేతలతో జరిగిన భేటీలో జగన్ ఈ టూర్ పై మరిన్ని వివరాలు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు అయిందని, ప్రజల తరపున నిలబడాల్సిన సమయం వచ్చిందని వైసీపీ నేతలకు జగన్ తెలిపారు. ఆరు నెలల ప్రభుత్వ పాలన వేగంగా నడిచిపోయిందని, జమిలి అంటున్నారని. అందరం చురుగ్గా ప్రజల తరపున పనిచేయాలని జగన్ వారికి సూచించారు. ప్రజల తరపున గళం వినిపించాలని కోరారు. ప్రతిఒక్కరూ ప్రజలకేం కావాలి, వారికి తోడుగా అండగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. పభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని, ఇలాంటి సమయంలోనే మనం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రతి ఒక్కరూ దీన్ని గుర్తుపెట్టుకోవాలని జగన్ కోరారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలన్నారు. తన జిల్లాల పర్యటన కార్యక్రమం సంక్రాంతి తర్వాత జనవరి మూడో వారం నుంచి ప్రారంభం అవుతుందని జగన్ తెలిపారు. అక్కడే నిద్ర చేస్తానని వెల్లడించారు. ప్రతి బుధవారం, గురువారం ఒక్కో పార్లమెంటు నియోజకవర్గంలో రెండు రోజులు అక్కడే ఉంటానన్నారు. కార్యకర్తలతో మమేకం అవుతానని, కార్యకర్తలతో జగనన్న, పార్టీ బలోపేతానికి దిశ నిర్దేశం అన్న పేరుతో ఈ కార్యక్రమం చేస్తానన్నారు. పార్టీ గట్టిగా నిలబడాలంటే ఆర్గనైజేషన్ బలంగా ఉండాలని, ప్రతి గ్రామంలోనూ, మండలంలోనూ, నియోజకవర్గంలో వైయస్సార్సీపీ బలంగా ఉందని జగన్ తెలిపారు. దీన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. తన పర్యటనలోగా జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి పార్టీ కమిటీలు పూర్తి చేయాలని వారికి సూచించారు. తన కార్యక్రమం మొదలైనప్పుడు గ్రామ స్థాయి, బూత్ కమిటీల వరకు నియామకాలు పూర్తి చేద్దామన్నారు. ఈ కమిటీల పూర్తైన తర్వాత ప్రతి సభ్యుడికీ సోషల్ మీడియా మాధ్యమంలో ఉండే ట్విట్టర్, ఇన్ స్టా, ఫేస్ బుక్, వాట్సప్, యూట్యూబ్ అన్ని అకౌంట్లు ఉండాలన్నారు. మన గ్రామంలో ఏం జరుగుతున్నా అన్యాయాన్ని ప్రశ్నించాలన్నారు. ఆసుపత్రిలో డాక్టర్ ఎందుకు లేదని, పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని, అమ్మఒడి ఏమైందని.. ఇలా ప్రతిదీ ఫోటో తీసి అప్ లోడ్ చేయాలన్నారు.

# నిడుబ్రోలులో ఎమ్మెల్యే ధూళిపాళ్ల పర్యటన



పొన్నూరు సింబల్ 5. జనం రిపోర్టర్: పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలు లో గురువారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు తో కలిసిపర్యటించారు. పలు వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, విద్యుత్తు, డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ప్రజలకు ఎరుగైన సేవలు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు సేకరించి సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీపీ నామా సుబ్బారావు వర్ధంతి



పొన్నూరు డిసెంబర్ 5. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండలం మాజీ ఎంపీపీ అధ్యక్షులు నామా సుబ్బారావు వర్ధంతి కార్యక్రమం పొన్నూరు మండలం తన స్వగ్రామం కట్టెంపూడి గ్రామంలో గురువారం ఘనంగా జరిగింది. పొన్నూరు మండలం కసుక్రు గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత కూరపాటి బాబురావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ, మండల పరిధిలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి, ఓటమి నేతలు, కార్యకర్తలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని నామా సుబ్బారావు చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. పొన్నూరు ఎంపీపీ అధ్యక్షులుగా నామా సుబ్బారావు మండల పరిధిలోని గ్రామాలకు, పేదలకు చేసిన సేవలను కొనిఆడారు. ఈ కార్యక్రమంలో కూరపాటి లూథర్ పాల్, పుట్లా జార్జ్ ఫ్రాంక్లిన్, గుమ్మడి ప్రేమయ్య, కొప్పుల రమేష్, నారాయణం రఘు, వడ్డాణ నాగేశ్వరరావు, కర్లపూడి శ్రీనివాసరావు, తురిమెళ్ళ యషయ్య, వి.పెదబాబు, వి.చిన్ని, తలతోటి రవి, షేక్.బషీర్ బాబు, తదితరులు పాల్గొని నామా సుబ్బారావు చిత్రపటానికి ఘన నివాళులర్పించారు.

# ప్రభుత్వ వైద్యశాలకు వైద్య పరికరాలు అందజేత



పొన్నూరు డిసెంబర్ 5 జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాలకు కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో రూ. 11 లక్షల విలువ చేసే వైద్యశాల పరికరాలను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ధూళిపాళ్ల మాట్లాడుతూ వైద్య పరికరాలు అందజేసిన కెనరా బ్యాంకుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ రేష్మ, వైద్య సిబ్బంది, కెనరా బ్యాంక్ సభ్యులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# న్యాయం కోసం అధికారులను ఆశ్రయించిన ప్రైవేటు వెంచర్ బాధితులు



అమరచింత వనపర్తి డిసెంబర్ 5 జనం రిపోర్టర్: అమరచింత మున్సిపాలిటీలో సర్వే నెంబరు 582/2 ప్రవేట్ వెంచర్ మాధవ నగర్ లో (బీసీ కాలనీ) 1993 లో ఓ వ్యక్తి ప్రైవేట్ వెంచర్ను ఏర్పాటు చేశారు. ఆనాటి లేఔట్ లో అందాజ మూడు ఎకరాలు భూమి అమరచింతకు చెందిన కొంతమందితో వాయిదాల కింద ప్లాట్లు కోసం డబ్బు తీసుకున్నారు. స్కీం దారులు కట్టిన డబ్బులకు వెంచర్ యజమానులకు ఎల్ల సుదర్శన్, ఎల్లా బాలస్వామి లకు మాకు రిజిస్ట్రేషన్ చేయలేదని బాధితులు సిపిఎం నాయకులు తో కలిసి తహసిల్దార్ రవికుమార్ లకు గురువారం ఫిర్యాదు చేశారు.. మాకు స్కీమ్ దారులకు అందరికీ డాక్యుమెంట్లు కాగితాలు ఉన్నాయి కాబట్టి 31 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు కాబట్టి స్కీం దారులు అందరం కలిసి తహసిల్దార్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలో వినతి పత్రాలు అందజేశారు. స్కీం దారులకు అందరికీ ప్లాట్లు పోసిషన్ చూపించాలి. పక్షంలో స్కీం దారుల అందరం కలిసి మా ప్లాట్లను మేము తీసుకుంటామని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి మండల నాయకులు బి వెంకటేష్ ఆర్ఎన్ రమేష్. స్కీమ్ దారులు కాంతారెడ్డి ముష్టి వెంకటేష్ మజీద్ కురువ కృష్ణయ్య కేజీ కృష్ణారెడ్డి, భరత్ చాకలి వెంకటేష్ ఆంజనేయులు కటిక నరేందర్ మాల మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల సమయానికి బస్సులు నడపండి



అమరచింత వనపర్తి డిసెంబర్ 5 జనం రిపోర్టర్: విద్యార్థులకు పాఠశాల సమయానికి ఆర్టీసీ అధికారులు సమయానికి బస్సులు నడపాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం డి.కుతుబ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మండలంలోని కొంకనివాని పల్లి గ్రామంలో ఆయన విద్యార్థులకు సరిపడా బస్సులు లేవని ఆందోళన చేపట్టారు. గ్రామం నుండి దాదాపు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు వందలాది మంది విద్యార్థులు ప్రతిరోజు వెళ్తుంటారని ఉదయం 8 గంటలకు ఒక బస్సు తర్వాత 10 గంటలకు ఇంకో బస్సు మాత్రమే మరికల్, ఆత్మకూరు రోడ్లలో నడుస్తున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల సమయాల్లో బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# చెరుకు రైతు సమస్యలు పరిష్కరించాలని దేవరకద్ర ఎమ్మెల్యేను కలిసిన చెరుకు రైతు సంఘం ప్రతినిధి బృందం



అమరచింత దేవరకద్ర వనపర్తి డిసెంబర్ 5 జనం రిపోర్టర్: కృష్ణవేణి పరిశ్రమ పరిధిలోని చెరుకు రైతుల సమస్యలపై కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా కమిటీ మహబూబ్నగర్ ఆధ్వర్యంలో దేవరకద్ర ఎమ్మెల్యే (జిఎంఆర్) జి మధుసూదన్ రెడ్డిని కలిసి నట్లు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న గురువారం తెలిపారు. చెరుకు రైతుల సమస్యలను విన్న ఎమ్మెల్యే నేను వాకిటి శ్రీహరి ఎమ్మెల్యే ఇద్దరం కలిసి చెరుకు రైతుల సమస్యలను ప్రస్తావిస్తామని, రికవరీ విధానం కేంద్ర ప్రభుత్వ కు సంబంధించిన విషయం మేము ఇద్దరం అసెంబ్లీలో చర్చించి చెరుకు రైతుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, అదేవిధంగా పరిశ్రమ పరిధిలోని సమస్యలపై ఎమ్మెల్యే స్పందించి వెంటనే కృష్ణవేణి పరిశ్రమ యాజమాని రవి తో ఫోనులో మాట్లాడినట్లు రాజన్న తెలిపారు.జహీరాబాద్ నుండి టన్ను చెరుకు 4250 అధిక ధర ఇచ్చి కొనుగోలు చేసి తెస్తూ ఇక్కడి రైతులకు టన్ను చెరుకు 3366-80 రూపాయలు లు ఇచ్చి అన్యాయం చేయడం సరైనది కాదు అని వెంటనే ఇక్కడి రైతులకు న్యాయం చేయాలని సూచించారు , యజమాని రవి రికవరీ ప్రకారం ధర ఇస్తున్నాము అన్నారు. మేము రైతు సంఘంగా రికవరీ అనేది రైతులకు సంబంధించినది కాదు అది పరిశ్రమ యాజమాన్యం సంబంధించినది.ప్రధానంగా వరి రైతులకు ఇస్తున్నట్లుగా చెరుకు రైతులకు టన్నుకు రూ 1000 రులు బోనస్ ఇప్పించి ఆదుకోవాలి అని కోరగా ఈ సమస్య సీఎం పరిధిలోనిది ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాను అన్నారు. అలాగే కృష్ణవేణి పరిశ్రమలో స్థానికేతరులను ఉద్యోగులుగా కొనసాగిస్తున్నందున ఇక్కడి స్థానికులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నది అని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా విషయాన్ని పరిశీలించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే ను కలిసిన కృష్ణవేణి చెరకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా ప్రతినిధుల బృందంలో ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి సంజీవరెడ్డి సహాయ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి కోశాధికారి చంద్రసేనారెడ్డి ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి రాజేందర్ గౌడ్ సత్యారెడ్డి పాల్గొన్నారు.

# ప్రతి రైతు తన భూమిని భూసార పరీక్ష చేసుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి అరవింద్



అమరచింత వనపర్తి డిసెంబర్ 5 జనం రిపోర్టర్: ప్రతి రైతు తన భూమిలోని మట్టిని భూసార పరీక్ష చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అరవింద్ సూచించారు. గురువారం ప్రపంచ మట్టి దినోత్సవం సందర్భంగా గురువారం నందిమల్ల రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు . ఈ సమావేశంలో లో వ్యవసాయ విస్తరణ అధికారులు మల్లేష్ ,హరిత ,శివకుమార్ అదేవిధంగా గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు హాజరవడం జరిగింది .ఇందులో భాగంగా ప్రపంచ మృతిక దినోత్సవం అంటే ఏమిటి ,ఉద్దేశాలు ,భూమికి జరుగుతున్నటువంటి నష్టాలు, కాలుష్యం ,దానిని అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ,వంటి వాటి గురించి రైతులతో చర్చించారు. దీనితోపాటే భూమిలోని పోషకాల గురించి తెలుసుకోవడం కొరకు భూసార పరీక్ష చేయించుకోవడానికి ,ప్రతి రైతు మట్టి శాంపిల్ ఏ విధంగా తీయాలి ,ఏ విధంగా పంపించాలి, వచ్చిన ఫలితాలు ఆధారంగా ఎరువులను ఎంత మోతాదులో వాడుకోవాలో రైతులకు తెలిపారు.

# నిరుద్యోగ కళాకారులకు న్యాయం జరిగేలా చూస్తా తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ జి వెన్నెల గద్దర్

**పదేండ్ల పరిపాలనలో టిఆర్ఎస్ ప్రభుత్వం కళాకారులను మోసం చేసింది : దరువు అంజన్న.**

**కాంగ్రెస్ ప్రభుత్వం మాకు న్యాయం చేస్తుందని భావిస్తున్నాం అనుమోజు వెంకన్న**

**గద్దర్ వారసత్వానికి పదవి దక్కడం హర్షనియం: కిరణ్**




కుత్బుల్లాపూర్ జనం రిపోర్టర్ డిసెంబర్ 05: ప్రజాయుద్ధనౌక గద్దర్ అన్న కూతురు వెన్నెలకు తెలంగాణ సాంస్కృతి సారధి చైర్మన్గా నియమించడం హర్షించదగ్గ విషయమని కళాకారులు కొనియాడారు, రవీంద్ర భారతి వేదికగా చైర్మన్ వెన్నెలక్కను తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం తరఫున ఘనంగా సత్కరించడం జరిగింది, ఈ సందర్భంగా ఓయూ జేఏసీ నేత కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక వహించింది కళాకారులేనని కానీ తెలంగాణ సాధించిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో కళాకారులను మోసం చేస్తూనే వచ్చిందని, 2015లో దగాపడ్డ కళాకారులు ఉద్యమాలు చేపడితే టిఆర్ఎస్ ప్రభుత్వం కుట్రపూరితంగా అప్రజాస్వామ్యంగా సభలు పెట్టకుండా అరెస్టులు చేసి కేసులు పెట్టి ఉద్యమాన్ని అణచివేసిందని భావోద్వేగంతో అన్నారు, దొర పరిపాలనను అంతం చేయడమే ధ్యేయంగా కళాకారులు పల్లె పల్లె తిరిగి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించడంలో ప్రధాన పాత్ర పోషించారని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెను ఎక్కడానికి ఎంతో దోహదం చేశారని కళాకారులను అభినందించారు, తెలంగాణ సంస్కృతిక సారధిలో ఉద్యోగం చేస్తున్నటువంటి 550 మంది కళాకారులలో 200 మంది ఫేక్ కళాకారులు డబ్బింగ్ కళాకారులు వున్నారని వారిని దుయ్యబట్టారు, గతంలో చైర్మన్గా వ్యవహరించిన వారు కళాకారులపై కక్ష సాధింపు చర్యగా ఒక జిల్లా కళాకారులను వేరే జిల్లాలో పని చేయిస్తూ వారిని చిత్రహింసలకు గురిచేసారని ఆవేదన వ్యక్తం చేశారు, రేవంతన్న ప్రజా ప్రభుత్వం తప్పక కళాకారులకు న్యాయం చేస్తుందని ఉద్యోగాలు వచ్చేలా చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు అనుమోజు వెంకన్న మాట్లాడుతూ పది సంవత్సరాలుగా ఎన్నో కష్టాలకు నష్టాలను ఎదుర్కొని ఉద్యమాన్ని నడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు, రేవంత్ రెడ్డి గారు సైతం మాకు ఉద్యోగాలు ఇస్తానని గతంలో చెప్పారని ఆయన తెలియజేశారు, సభకు అధ్యక్షత వహించిన నకరికంటి కిరణ్ మాట్లాడుతూ పాటే ప్రాణంగా, పాటను నమ్ముకొని బతుకుతున్న కళాకారుల జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక వెలుగులు నింపుతుందని దానికి వెన్నెలమ్మ సారధిగా వ్యవహరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన కళాకారులు ఆటపాటలతో రవీంద్ర భారతిని ఉర్రూతలుగించారు. తరువాత కళాకారులు అందరు కలిసి వెన్నెలను ఘనంగా సత్కరించారు. సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల మాట్లాడుతూ గద్దర్ వారసురాలిగా ప్రతి కళాకారునికి నేను తప్పక న్యాయం చేస్తానని అన్నారు, ప్రభుత్వంతో మాట్లాడి మీ సాధక బాధకాలు వారికి వివరించి తప్పక మీకు న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు, పాటని నమ్ముకుని బతుకుతున్న కళాకారుల కళ్ళల్లో బాధను చూస్తుంటే నాకు ఎంతో బాధేస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజా సంస్కృతికి వన్నెతెచ్చేలా చేస్తానని ఆమె శపథం చేశారు.



## రైతుల సమస్యలు పరిష్కరించేందుకే

# గ్రామ రెవెన్యూ సదస్సులు



రేపల్లె డిసెంబర్ 5 జనం రిపోర్టర్: రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఆరవ తేదీ నుండి రైతు సమస్యలు పరిష్కరించేందుకు గ్రామాలలో రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తుందని తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు గురువారం తెలియజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామ సదస్సులకు తాసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ విఆర్వోలు సర్వేయర్, గ్రామ సర్వేయర్లు, రిజిస్ట్రేషన్ శాఖ ప్రతినిధి, వర్కు బోర్డ్ ప్రతినిధి, దేవాదాయ శాఖ ప్రతినిధి, విధిగా హాజరవుతారని రైతుల సమస్యలు ఏమైనా ఉంటే సదస్సులో అర్జీల ద్వారా తెలియజేయాలని సూచించారు. అర్జీలు వచ్చిన తరువాత ఫిబ్రవరి 22వ తేదీ లోపు అర్జీలను పరిశీలించి వాటిని పరిష్కరించేలా ఉన్నతాధికారుల ఆదేశాలతో చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలియజేశారు, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ సదస్సులు జరిగే వివరాలను ఆయన తెలియజేశారు 6వ తేదీ పేటేరు గ్రామంలో ఉదయం 10 గంటలకు మధ్యాహ్నం రెండు గంటలకు మురళి వారి పాలెం గ్రామంలోని 10వ తేదీ ఉదయం 10 గంటలకు పెనుమూడి రెండు గంటలకు చాటర్ గడ్డ గ్రామాల్లోనూ . 12వ తేదీ ఉదయం 10 గంటలకు నెల్లూరు నార్త్ రెండు గంటలకు నల్లూరు సౌత్ గ్రామాల్లోనూ 13వ తేదీ 10 గంటలకు కామరాజు గడ్డ నార్త్ రెండు గంటలకు కామరాజు గడ్డ సౌత్ గ్రామాల్లోనూ 17వ తేదీ 10 గంటలకు సింగపాలెం రెండు గంటలకు నల్లూరి పాలెం గ్రామాల్లోనూ 18వ తేదీ ఉదయం 10 గంటలకు చౌడేపాలెం రెండు గంటలకు విశ్వేశ్వ రం గ్రామాల్లోను 19వ తేదీ ఉదయం 10 గంటలకు కైతేపల్లి రెండు గంటలకు విరాట్ లంక గ్రామాల్లోనూ 21వ తేదీ 10 గంటలకు బొందల గరువు రెండు గంటలకు వడ్డీ వారి పాలెం గ్రామాల్లోనూ 24 వ తేదీ ఉదయం 10 గంటలకు గంగడుపాలెం మధ్యాహ్నం రెండు గంటలకు చెన్నుపల్లి వారి పాలెం గ్రామాల్లోనూ రెవెన్యూ సదస్సులు జరుగుతాయి అన్నారు. 26వ తేదీ 10 గంటలకు రాజు కాలువ రెండు గంటలకు 28వ తేదీ 10 గంటలకు మొల్లగుంట రెండు గంటలకు తుమ్మల గ్రామాల్లోనూ 31వ తేదీ పోటు మెరక గ్రామంలో 10 గంటలకు రెవిన్యూ సదస్సు జరుగుతుందన్నారు.2025 సంవత్సరం జనవరి రెండో తేదీ 10 గంటలకు ఉప్పూడి రెండు గంటలకు గుడి కాయలంక గ్రామాల్లోనూ నాలుగో తేదీ 10 గంటలకు బేతపూడి రెండు గంటలకు రేపల్లెలోనూ 7వ తేదీ 10 గంటలకు కారుమూరు రెండు గంటలకు అరవపల్లి గ్రామంలోనూ రెవెన్యూ సదస్సులు జరుగుతాయని ఆయన తెలియజేశారు భూ సంబంధమైన సమస్యలు పరిష్కారించుకునేందుకు అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు.

## గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించేందుకు

# రెవిన్యూ సదస్సులు



రేపల్లె డిసెంబర్ 5 జనం రిపోర్టర్: రాష్ట్ర ప్రభుత్వం రైతులు ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మాత్యులు అనగాని సత్య ప్రసాద్ అన్నారు. ఈనెల ఆరో తేదీ మండలంలోని పేటేరు గ్రామంలో నిర్వహించనున్న గ్రామ రెవిన్యూ సదస్సుకు అనగాని సత్య ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారని తెలుగుదేశం పార్టీ కార్యాలయం సిబ్బంది తెలియజేశారు. ఈ సదస్సుకు గ్రామాల్లోని సమస్యలు రైతుల సమస్యలు అర్జీల ద్వారా తెలియజేయాలని వాటిని పరిష్కరించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు మండల స్థాయి రెవెన్యూ అధికారులందరూ ఈ సదస్సులు పాల్గొంటారని వారు తెలియజేశారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

# మోమిన్ పెట్ మండల గ్రామాలను అభివృద్ధి చేస్తాంపలు కార్యక్రమాలను ప్రారంభించిన తెలంగాణ శాసనసభ ప్రభావతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మోమిన్ పేట్ డిసెంబర్ 5 (జనం రిపోర్టర్): వికారాబాద్ నియోజకవర్గం మోమిన్ పేట మండలంలో ఈరోజు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ రూ. 52 లక్షలతో ఎన్కతల 33/11 %ఖు% సబ్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన అదనపు ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభోత్సవం. మోమిన్ పేట మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు మంజూరు అయిన 66 కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ మరియు 25 సీఎంఆర్ఎఫ్చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. చంద్రాయనపల్లి గ్రామంలో అంగన్వాడీ మరియు పూర్వ ప్రాథమిక పాఠశాల పిల్లలకు యూనిఫామ్ దుస్తుల పంపిణీ. మొరంగపల్లి గ్రామంలో 25 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన హెల్త్ సబ్ సెంటర్ భవనం ప్రారంభోత్సవం. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రభుత్వ అధికారులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మోమిన్ పేటలో జరిగిన కార్యక్రమంలో స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అన్ని కూడా తప్పకుండా అమలవుతాయి. రైతు రుణమాఫీ, రైతు భరోసా లపై డిసెంబర్ 9వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేస్తారు. అర్హులైన వారందరికీ ఈ రెండు పథకాలు అందుతాయి. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు త్వరలోనే తులం బంగారం పంపిణీ కూడా ప్రారంభిస్తాం గత ప్రభుత్వంలో వెయ్యి,



అయిదు వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు కూడా పంట పెట్టుబడి సహాయం అందింది. ప్రజా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన చేసి అర్హులు, నిజంగా పంటల పండించే రైతులకే పెట్టుబడి సహాయం అందించాలని క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశారు. నివేదిక రాగానే రైతు భరోసా పంపిణీ చేస్తారు. వికారాబాద్ నియోజకవర్గానికి పరిశ్రమలు తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నాను. పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నివాస గృహాలకు సోలార్ పైలట్ ప్రాజెక్టు ను మోమిన్ పేట మండలంలో అమలు చేస్తాం. గత పదేళ్ళ నుండి నియోజకవర్గంలో సరైన రోడ్లు వేయలేదు, త్రాగునీరు సరఫరా లేదు. ఇప్పుడు మన ప్రభుత్వ హయంలో కావలసినన్ని నిధులు వస్తున్నాయి. స్పీకర్ హోదాలో ఉండడంతో ముఖ్యమంత్రినియోజకవర్గంతో సమానంగా మనకు నిధులు మంజూరు అవుతున్నాయి. వికారాబాద్ నియోజకవర్గంలోని ఆర్ అండ్ బి రోడ్లు, పంచాయితీ రోడ్లు, పొలాలకు వెళ్ళే రోడ్లకు 260 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి. త్వరలోనే అన్ని రోడ్ల పనులను ప్రారంభించి త్వరగా పూర్తి చేయిస్తాను.

# మొగల్తూరులో 96.5శాతం పోలింగ్



మొగల్తూరు,డిసెంబరు5. జనం రిపోర్టర్: ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మొగల్తూరులో గురువారం ప్రశాంతంగా జరిగింది. 88 ఓట్లుకు గానూ సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి 85 మంది ఉపాధ్యాయులు ఓటుహక్కు వి నియోగించుకున్నారు. పురుషులు 65 మంది, మహిళా ఉపాధ్యాయులు 20 మంది ఓటుహక్కు వినియోగించుకు న్నట్టు తహసీల్దార్ కె.రాజ్ కిషోర్ తెలిపారు. నరసాపురం ఆర్డీవో దాసిరాజు పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీడీవో త్రిశూల పాణి, ఈవోపీఆర్డీ నవీన్ కిరణ్ తదితరులున్నారు.

# నేటి నుండి రెవెన్యూ సదస్సులు



మొగల్తూరు,డిసెంబరు5. జనం రిపోర్టర్: ఈనెల 6వ తేదీ నుండి 20వ తేదీ వరకు మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కె.రాజ్ కిషోర్ తెలిపారు. గురువారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు ఈసదస్సుల ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. భూమికి సంబందించిన అడంగల్ లోని ,సమస్యలు, రీసర్వే సమస్య లు ఏమైనా ఉంటే సంబంధిత వ్యక్తులు ధరఖాస్తులు అందిస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈనెల 6వ తేదిన కొత్త పాలెం, శేరేపాలెం, 10న మొగల్తూరు, 11న రామన్నపాలెం. 12న ముత్యాలపల్లి, 13న కొత్తోట, మోడి, 17న పేరు పాలెం సౌత్, నార్త్, 18న కెపిపాలెం నార్త్, సౌత్, 19న కాళీపట్నం తూర్పు, పడమర, 20వ తేదిన పాతపాడు, జగ న్నాథపురం గ్రామమాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఆయా గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు ఈసదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అన్యాయం జరిగిన డీసీఎం డ్రైవర్ కార్మికునికి న్యాయం చేసిన" -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్..



కుత్బుల్లాపూర్ జనం రిపోర్టర్ డిసెంబర్05: మేడ్చల్ మండలంలోని బిగ్ బాస్కెట్ కండ్లకోయ ఏరియాలో "డీసీఎం ఓనర్ దశరథ్ రెడ్డి దగ్గర డ్రైవర్ గా బాబా ఖాన్ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... డీసీఎం ఓనర్ కావాలని ఏదో రకంగా కారణం లేకుండా డ్రైవర్ బాబా ఖాన్ ని తీసివేయడం జరిగింది... డీసీఎం ఓనర్ దశరథ్ రెడ్డి, డ్రైవర్ కి అక్టోబర్ నెల, వేతనం ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్ ని ఏదోరకంగా ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన డీసీఎం ఓనర్ దశరథ్ రెడ్డి దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావలసిన వేతనం గురించి మాట్లాడి, డ్రైవర్ కి అక్టోబర్ ఒక నెల వేతనం 22,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... డ్రైవర్ ఎం.డి బాబా ఖాన్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ అధ్యక్షు పాపారావుకు అభినందన సభ



రేపల్లె డిసెంబర్ 5 జనం రిపోర్టర్: రేపల్లె జనసేనపార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ద్వారా రేపల్లె నియోజకవర్గ కూటమి కార్యకర్తలను, నాయకులను అవనిగడ్డ లో జరిగే అభినందన సభకు ఆహ్వానించిన జనసేనపార్టీ రేపల్లె పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్.ఆత్మీయ అభినందన సభ వివరాలు తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ -డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా చిలకలపూడి పాపారావు పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా 6/12/2024 శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు జనసేన , టిడిపి మరియు బిజెపి పార్టీల అధ్వర్యంలో ఇసుకపల్లి నుండి అవనిగడ్డ వరకూ పాపారావు సమక్షంలో ఆయనకు అభినందనలు తెలియజేస్తూ భారీ ర్యాలీ నిర్వహించబడును. ర్యాలీ అనంతరం అవనిగడ్డ లో భారీ అభినందన సభ జరుగును. ఈ సభకు ముఖ్య అతిథులుగా రెవెన్యూ శాఖామాత్యులు అనగాని సత్యప్రప్రసాద్ తో పాటు ఇతర కేబినెట్ మంత్రులు కూటమి నాయకులు హాజరుకానున్నారు. కావున., జనసైనికులు, టిడిపి, బిజెపి పార్టీ కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొనాలని జనసేనపార్టీ తరపున పిలుపునిస్తున్నాము. ఈ సమావేశంలో జనసేనపార్టీ రేపల్లె పట్టణ నాయకులు మలిశెట్టి సాయి, దేవరపల్లి గురుబ్రహ్మేశ్వరరావు, దేవగిరి శంకర్, పరిశా పవన్ కళ్యాణ్, తోట లంకేష్,కొక్కిలిగడ్డ వంశీకృష్ణ, మరియు అంజి,బచ్చు సాయి పాల్గొన్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## రామగుండం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, యం.డి.నజీముద్దీన్ ఎన్నిక......



రామగుండం /డిసెంబర్ 05(జనం రిపోర్టర్): ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాలతో యూత్ కాంగ్రెస్ కార్యకర్తల మద్దతు తో జిల్లా, కార్పొరేషన్, మండలాల లో విజయం సాధించిన యూత్ నాయకులు.గోదావరిఖని పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా యం.డి నజీముద్దీన్ ఎన్నిక. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ ఆదేశానుసారం యూత్ కాంగ్రెస్ కార్యకర్తల మద్దతుతో అధిక సభ్యత్వం చేపించే విజయం సాధించారు. ఎన్నిక ప్రక్రియలో కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకోవడం జరిగింది, అందులో రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడిగా కౌటం సతీష్, నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ గా ఒల్లేపు సాయి కుమార్, అంతర్గాం మండల అధ్యక్షుడిగా శ్యాం కుమార్, పాలకుర్తి మండల అధ్యక్షుడిగా వాసు దేవ, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఏరికి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులుగా ముచ్చకుర్తి రమేష్, నల్లాల జ్యోతి ,అడపా సాయికిరణ్ వీరిని ఎన్నికల్లో ఎన్నుకోబడ్డారు. వీరిని రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శాలువతో సత్కరించడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ బలోపేతనం చేయాలని ఆదేశించడం జరిగింది.కార్పొరేషన్ లో, మండలాలలో యూత్ కాంగ్రెస్ కమిటీలు వేసి పటిష్టం చేయాలని సూచించడం జరిగింది. యువజన కాంగ్రెస్ పదవులకు మమ్మల్ని ఎన్నుకున్న యూత్ కార్యకర్తలకి, సహకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకి, వివిధ సంఘాల నాయకులకి, పేరుపేరునా ప్రతి ఒక్కరికి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## జనసేనతోనే అభివృద్ధి సాధ్యం.. సరిపల్లి సుబ్బరాజు.



మొగల్తూరు. డిసెంబర్ 5 జనం రిపోర్టర్: జనసేన పార్టీతోనే నియోజకవర్గ అభివృద్ధి. రైతుల సంక్షేమం సాధ్యమనే ఉద్దేశ్యంతో తాను వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరినట్టు ప్రముఖ ఆక్వా రైతు సరిపల్లి సుబ్బరాజు తెలిపారు. గురువారం ఆయన దారతిప్ప గ్రామం లో విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సారధ్యంలో నరసాపురం నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో రైతాంగ ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆక్వా రైతులకు ఈ ప్రభుత్వంతో తగిన ప్రోత్సాహకాలు అందుతాయన్నారు. సాగును ఉపాధి హామీ పథకానికి అనుసంధానం చేసి రైతాంగానికి మేలు చేకూర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తారని ఆశిస్తున్నామ న్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మరింత మంది జనసేన పార్టీలో చేరతారని ఆయన తెలిపారు.

## విజ్ఞాన్స్ తో థెరల్లెన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్‌ల ఒప్పందం



పొన్నూరు డిసెంబర్ 5. జనం రిపోర్టర్: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ - హైదరాబాద్‌లోని థెరల్లెన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని బుధవారం యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో థెరల్లెన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో, మేనేజింగ్ డైరక్టర్ యలమంచిలి శ్రీనివాసరావుతో యూనివర్సిటీ డీన్ పీసీఎఫ్ డాక్టర్ దిరిశాల విజయరాము అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారని తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వలన ఎం.ఫార్మసీ చదివే ఇద్దరు విద్యార్థులకు నెలకు రూ.10,000 చొప్పున రెండు సంవత్సరాలు అందిస్తామన్నారు. ఇలా 2024-25 విద్యా సంవత్సరం నుంచి 2029-30 విద్యా సంవత్సరం అంటే 5 బ్యాచ్‌ల విద్యార్థులకు స్కాలర్‌షిప్స్‌ను అందజేస్తామన్నారు. అంతేకాకుండా ఫ్యాకల్టీ ఎక్స్‌చేంజ్ ప్రోగ్రామ్, ఉమ్మడిగా పరిశోధనలు, ఫ్యాకల్టీ ట్రైనింగ్ ప్రోగ్రామ్, అకడమిక్ ట్రైనింగ్ ప్రోగ్రామ్, టెక్నికల్ అసిస్టెన్స్ చేయడంతో పాటు డెవలప్‌మెంట్ ప్రాజెక్టులను సులభతరం చేయవచ్చన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి ఉమ్మడి శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు మరియు ఇండస్ట్రీ-అకాడెమియా ఇంటరాక్షన్స్‌ను నిర్వహిస్తామన్నారు. వీటితో పాటు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించడం, ప్రాక్టికల్ ఇండస్ట్రీ అనుభవాన్ని అందించడంతో పాటు వృత్తిపరమైన వృద్ధిని పెంపొందిస్తామన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడం, వాటికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఉమ్మడిగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని థెరల్లెన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో, మేనేజింగ్ డైరక్టర్ యలమంచిలి శ్రీనివాసరావు మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అధ్యాపకులను, విద్యార్థులను సరికొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదునివ్వడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో

## నిరుపేదలకు భోజనం పంపిణీ



డిసెంబర్ 5 పొదిలి జనం రిపోర్టర్: నలుగురికి కడుపు నిండితే చాలు పేరు అక్కర్లేదు అనే ఒక మంచి దాత వాళ్ల పెద్దల జ్ఞాపకార్థం భోజనం పంపిణీ చేయమని నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి సభ్యులకు భోజనం ఇవ్వడం జరిగింది భోజనాన్ని ఈరోజు డిగ్రీ కాలేజీ ఆవరణలో టెంట్లు వేసుకొని నివసిస్తున్న నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది ఊరు కానీ ఊరు వచ్చి ఎటు వెళ్లలేక ఎడారిలో టెంట్లు వేసుకొని నివసిస్తున్న నిరుపేదలు భోజనం అందుకున్నందుకు చాలా సంతోషించడం జరిగింది భోజనం అందించినవారు ఎవరైనా సరే చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, నరసింహారావు, రాధా, బ్రహ్మ రెడ్డి, రంగలక్ష్మి, గౌసియా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకునే ఆవశ్యకత ప్రతి ఫోటో, వీడియో గ్రాఫర్ కు అవసరం ఉంది.....

**ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్....**




రామగుండం /డిసెంబర్ 05(జనం రిపోర్టర్): ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీని సన్మానించిన- రామగుండం, ఎన్టిపిసి, ఎఫ్ సి ఐ, అంతర్గాం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్.పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక ప్రైవేట్ హోటల్లో ఫూజి ఫిలిం సంస్థ ఆధ్వర్యంలో హార్ట్ వెడ్డింగ్ ఫోటో వర్క్ షాప్కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ మాట్లాడుతూ.. ప్రపంచంలో ప్రస్తుతం మారుతున్న ఫోటో అండ్ వీడియో కెమెరాల నూతనమైన అప్డన్లు ,మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకునే ఆవశ్యకత ప్రతి ఒక్క ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ పై ఉందని, అలాగే నూతనంగా వెలువడినటువంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇలా వినియోగించు కోవాలో ఫోటో అండ్ వీడియోగ్రాఫర్లకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ తెలిపారు. అనంతరం రామగుండం ఎన్టిపిసి,ఎఫ్ సి ఐ,అంతర్గాం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అధ్యక్షులు అర్శనపల్లి రాజు ఆధ్వర్యంలో.. రాష్ట్ర కమిటీని శాలువాలతో సన్మానించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షులు అర్శనపల్లి రాజు, బుర్ర వినయ్ సాగర్, గుమ్ముల నవీన్ కుమార్, మండే శివశంకర్ ,కావలి నరేష్, మామిడి సాయి చరణ్, అబ్దుల్ మెహరాజ్ , రవి, సీనియర్ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ మోదుంపల్లి రామస్వామి, కేదం శంకర్, కొత్తూరు రామస్వామి, బాబా, కనక పాల్, కంది నాగరాజు,గ్రీన్, రామస్వామి, గోశిక శ్యామ్, కందుగుల కుమార్, నిజాం తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చేవెళ్ల నియోజకవర్గం లోని యూత్ కాంగ్రెస్ వివిధమండలాల అధ్యక్షులను చాలువలతో సన్మానం చేసిన చేవెళ్ల అసెంబ్లీనియోజకవర్గఇన్చార్జి పామేన భీమ్ భారత్..!!

**నవాబుపేట మండలంలో నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్అధ్యక్షులు తలారి శేఖర్..!!**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: చేవెళ్ల డిసెంబర్ 5 (జనం రిపోర్టర్): తెలంగాణ యూత్ కాంగ్రెస్ నూతనంగా ఎన్నికైన చేవెళ్ళ అసెంబ్లీ నియోజక వర్గం అధ్యక్షులు - మోత్కుపల్లి మహిపాల్ యాదవ్ జిల్లా జనరల్ సెక్రటరీ కౌకుంట్ల



రాజేందర్ గౌడ్ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నికైన చేవెళ్ళ - కార్తీక్ రెడ్డి నవాబు పేట్- తలారిశేఖర్ శంకర్ పల్లీ - ప్రశాంత్ రెడ్డి మొయినాబాద్ - విఘ్నేష్ రెడ్డి షాబాద్ - సురేందర్ మరియు చేవెళ్ళ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ గా ఎన్నికైన శబరి నాథ్ రెడ్డి , రంగా రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ దయానంద్ గౌడ్ కి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగణపురం ప్రసాద్కుమార్,మొయినాబాద్ మండల సీనియర్ నాయకుడు జంగారెడ్డి,బర్ల యాదయ్య వెంకట్ రెడ్డి మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ప్రపంచ నేల దినోత్సవం పురస్కరించుకొని రైతుల నేల నమూనాలు, ఎరువుల వాడకంపై అవగాహన సదస్సు...

- వ్యవసాయ అధికారి కే.సతీష్ కుమార్...




రామగుండం /డిసెంబర్ 05(జనం రిపోర్టర్): పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి రైతు వేదికలో ప్రపంచ నేల దినోత్సవం పురస్కరించు కొని, మండలంలోని రైతుల మట్టి నేల నమూనాలను ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి కే సతీష్ కుమార్. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సతీష్ మాట్లాడుతూ... నేడు ప్రపంచ నేల దినోత్సవం పురస్కరించుకొని అంతర్గాం మండల కేంద్రంలోని, బ్రాహ్మణపల్లి రైతు వేదికలో వివిధ గ్రామాల రైతులకు నేల మట్టి నమూనాలసేకరణ,పచ్చి రొట్టె, ఎరువుల వలన ఉపయోగాలు, పిఎస్బి సేంద్రియ ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా రైతులు వరి, పత్తి పంట సాగు అనంతరం పత్తి కట్టెలను, వరి కొయ్యలను కాల్చకుండా నేలలో కలిపి దున్ని ఎరువుగా మార్చుకోవాలని, రైతులకు అవగాహన చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి కే సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే సతీష్ కుమార్, మండల ఏఈఓ హరీష్,మండల కేంద్రంలోని వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### రామానంద తీర్థ రూరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ

ప్రాజెక్టు డైరెక్టర్ సాయి లక్ష్మి



అమరచింత వనపర్తి డిసెంబర్ 5 జనం రిపోర్టర్: మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించుకునేందుకు రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఎంబ్రాయిడరీ, కుట్టు శిక్షణలో గత కొన్ని నెలలుగా అమరచింతలోని బీసీ కాలనీలో ఎంబ్రాయిడరీ, కుట్టు శిక్షణ ఇస్తున్నట్లు ప్రాజెక్టు డైరెక్టర్ సాయి లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో కుట్టు ఎంబ్రాయిడరీలో శిక్షణ ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి అవకాశాలను మహిళలు ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు. అనంతరం సాయి లక్ష్మీ మాట్లాడుతూ శిక్షకురాలు శివలత ఆధ్వర్యంలో ఇప్పటికే 50 బ్యాచ్ లు పూర్తిచేసుకుని 51 బ్యాచుకు శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. మూడు నెలల శిక్షణ కాలంలో కుట్టు, ఎంబ్రాయిడరీ లో మహిళలకు పూర్తిగా తర్ఫీదునిస్తున్నట్లు ఆమె తెలిపారు. శిక్షణ అనంతరం ధ్రువపత్రాలను అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇన్స్టక్టర్ శివ లత గత కొన్ని నెలలుగా మహిళలకు శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న 40 మందికి గురువారం ఆమె ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విహారి కృష్ణ శ్రీరామ్ కిషోర్ తో పాటు శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.



## భూసారని సంరక్షించుకుందాం



నార్పల/డిసెంబర్ 05(జనం రిపోర్టర్): రైతులు భూసార పరీక్షల్ని క్రమం తప్పకుండా చేయించుకోవాలని, సూక్ష్మ పోషకాలతో భూసారని కాపాడుకోవాలని వ్యవసాయ శాఖ ఏడి చంగల్ రాయుడు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ గోదాము వద్ద జై కిసాన్ ఉత్పత్తులపై రైతులకు అవగాహన కార్యక్రమంలో ఏడి చంగల్ రాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పంటలకు అధిక మోతాదులో రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించారు. జై కిసాన్ ఉత్పత్తుల్లో నాణ్యత, ధర తక్కువలో లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో నార్పల సహకార సంఘం సీఈవో భవాని ప్రసాద్, జై కిసాన్ సంస్థ జిల్లా మార్కెటింగ్ ప్రతినిధి రాజేష్ ఖన్నా, కిరణ్ కుమార్, హర్షవర్ధన్, బాబయ్య, రైతులు పాల్గొన్నారు.

## బండ్లపల్లిలో ఘనంగా ప్రపంచ నేలల దినోత్సవం



నార్పల/డిసెంబర్ 05(జనం రిపోర్టర్): మండలంలోని బండ్లపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు గురువారం రోజు ప్రపంచ నేలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ దినోత్సవానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఉమామహేశ్వరమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి రైతు తన పొలంలోని నేల స్వభావం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. రైతులు క్రమం తప్పకుండా భూసార పరీక్షలు చేయించాలని కోరారు. భూసార పరీక్షల వల్ల అనేక ప్రయోజనాలు రైతులు పొందవచ్చునన్నారు. ప్రపంచ నేలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి రేకులకుంట వ్యవసాయ శాస్త్రవేత్త విజయ్ శేఖర్ బాబు, భూసార పరీక్షల కేంద్రం అధికారిని పుష్పలత, ఏడి చంగల్ రాయుడు, హెచ్ఎం శేషగిరి, మండల ఏవో చిన్న వీరస్వామి, ఏఈఓ రాము, స్కూల్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

నార్పల/డిసెంబర్ 05(జనం రిపోర్టర్): బి. పప్పూరు సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు డాక్టర్ మహేంద్ర నాథ్ గురువారం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. సీజనల్ వ్యాధులు రాకుండా పాటించాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, వైద్య సిబ్బంది శ్రీరాములు, అంజలి, మాధవి, రామసుబ్బమ్మ, కృష్ణవేణి, పాల్గొన్నారు.

## సభను విజయవంతం చేసినందుకుజిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్....



రామగుండం/డిసెంబర్ 05(జనం రిపోర్టర్): పెద్దపల్లి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన పెద్దపెల్లి జిల్లా వాసులకు, ముఖ్యంగా రామగుండం ప్రజలందరికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కృతజ్ఞతలు తెలిపారు. గోదావరిఖని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... పెద్దపల్లి జిల్లాకు ముఖ్యంగా రామగుండం నియోజకవర్గానికి దాదాపు 1500 కోట్ల నిధులు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డికి, అందుకు కృషి చేసిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి, మంత్రి శ్రీధర్ బాబు లకు ధన్యవాదాలు తెలిపారు.

### హసన్ పర్తి మండల తహసిల్దార్ ధూథ

## కార్యాలయంను పట్టించుకునే వాళ్లే లేరాలి




హసన్ పర్తి మండలం డిసెంబర్ 5 జనం రిపోర్టర్: హనుమకొండ జిల్లా హసన్పర్తి మండల తహసిల్దార్ కార్యాలయంలో కొన్ని సంవత్సరాల కాలం నుండి ప్రైవేట్ వ్యక్తులదే హవా కొనసాగుతున్నది దీని విషయంపై గత కొన్ని రోజుల క్రితం స్థానిక తహసిల్దార్ చల్ల ప్రసాద్ కు కంప్లైంట్ ఇవ్వగా ఎలాంటి చర్య లేనందున జిల్లా కలెక్టర్ కి గ్రీవెన్స్ సెల్ లో కంప్లైంట్ ఇచ్చిన ఎలాంటి మార్పు రాలేదు హసన్ పర్తి తహసిల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులు వ్యవహరిస్తూ ప్రభుత్వ అధికారులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. పహాని కావాలన్నా ఏ చిన్న పని కావాలన్నా పైసలిస్తేనే పని అవుతుందని ఇలా ఇష్టానుసారంగా చలాయిస్తున్నారు ప్రైవేటు వ్యక్తులు పనిచేసే వాళ్ల పేర్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కీ ట్విట్టర్ ద్వారా పంపిస్తామని హసన్పర్తి ఆయా గ్రామాల యూత్ సభ్యులు, ప్రజలు వాపోతున్నారు

## బిఆర్ఎస్ నాయకులను అక్రమ అరెస్ట్



హసన్ పర్తి మండలం డిసెంబర్ 5 జనం రిపోర్టర్: బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు 65 డివిజన్ హసన్ పర్తి ఎల్లాపూర్ లో ఈరోజు గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా టిఆర్ఎస్వి హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో ఎల్లాపూర్ లో ఉన్నటువంటి మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల హాస్టల్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సందర్శనకు వెళ్ళడం జరిగింది మేము లోపలికి పోతున్న క్రమంలో ప్రిన్సిపాల్ మరియు హాస్టల్ కి సంబంధించిన సిబ్బంది గేటుకు తాళాలు వేసి,పై అధికారుల ఆదేశాలు ఉన్నాయని చెప్పి,లోపల స్టాఫ్ అంతా మమ్మల్ని లోపలికి రానివ్వకుండా అడ్డుకోవడం జరిగింది.స్వచ్ఛందంగా విద్యార్థులు గేట్ కాడికి వచ్చి మాకు సరైన నీటి వసతి లేదు, నాణ్యమైన కూరగాయలు ఇవ్వడం లేదు,అదేవిధంగా సానిటరీ పరిస్థితి దారుణంగా ఉంది,మాకు దొడ్డు బియ్యం పెడుతున్నారు అని చెప్పి విద్యార్థులు మాకు విన్నవించుకుంటున్న సమయంలో పెద్ద ఎత్తులో పోలీసు బలగాలను రప్పిచ్చి మమ్మల్ని అక్రమంగా అరెస్టు చేసి హసన్ పర్తి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం జరిగింది. అరెస్ట్ అయిన వారిలో స్థానిక 65 డివిజన్ కార్పొరేటర్ దివ్య రాణి రాజు నాయక్, హసన్ పర్తి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బండి రజని కుమార్, టిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర , 65 డివిజన్ నాయకులు నద్దునూరి నాగరాజు, ఎల్లాపూర్ మాజీ సర్పంచ్ దేవనబోయిన కుమారస్వామి ఎల్లపూర్ గ్రామ అద్యక్షులు దోమల శ్రీనివాస్, నాయకులు వీరాస్వామి, రాకేష్, శ్రీకాంత్ చారి, స్నేహిత్, తదితరులు పాల్గొన్నారు



### అమ్మ పరివార్ ఆధ్వర్యంలో

## నిరుపేద కుటుంబానికి చేయూత....




రామగుండం/డిసెంబర్ 05(జనం రిపోర్టర్): అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించే గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా, ఇటీవల స్థానిక బాపూజీ నగర్ లో, డయాలసిస్, తీవ్ర అనారోగ్యత కారణం వలన మరణించిన కీ.శే.గుండ్ల కొమురయ్య కుటుంబానికి అమ్మ పరివార్ సంస్థ నిర్వాహకులు చేయూతనందించారు. నిరుపేద కుటుంబం అయిన కీ.శే.గుండ్ల కొమురయ్య కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతుందనే విషయాన్ని అమ్మ పరివార్ సంస్థకు తెలపగా, స్పందించిన అమ్మ పరివార్ సంస్థ నిర్వాహకులు నాగరాజు, అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ దాత అఖిలేష్ సహకారంతో, ఆ కుటుంబానికి సరిపడాసుమారు 3000 రూపాయల, నెలసరి కిరాణా సామాగ్రి, 25 కిలోల బియ్యం, పూర్తి కిరాణా సామాగ్రిని అమ్మ పరివార్ సంస్థ నిర్వాహకులు నాగరాజు, గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత సీనియర్ జర్నలిస్ట్ పందిళ్ళ శ్యామ్ కుమార్ చేతుల మీదుగా కొమరయ్య కుమారుడు మల్లికార్జున కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇలా ఎంతోమందికి, వెంటనే స్పందిస్తూ సహాయాన్ని అందజేస్తున్న అమ్మా పరివార్ సంస్థ నిర్వాహకులు నాగరాజును అభినందించారు. అమ్మ పరివార్ సేవలు ఇలాగే కొనసాగిస్తూ ఇంకెందరో ఆపదలో ఉన్న వారికి చేయూత అందించాలని వారు తెలిపారు.కార్యక్రమాన్ని నిర్వహణకు సహకరించిన అఖిలేష్ కి ధన్యవాదాలు తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో పాత్రికేయులు సంపత్ కుమార్, క్రాంతి కుమార్, అమ్మ పరివార్ సంస్థ సభ్యులు కరణ్, మసూద్ రజా,తదితరులు పాల్గొన్నారు.

### స్వచ్ఛంద సేవా దినోత్సవం పురస్కరించుకొని

## నిరుపేద కుటుంబానికి చేయూత....



రామగుండం/డిసెంబర్ 05(జనం రిపోర్టర్): అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా దినోత్సవం పురస్కరించుకొని.. ఐసిఐ గోదావరిఖని శిల్పుల సభ్యులు భూక్యా ప్రవీణ్ నాయక్ సౌజన్యంతో నిరుపేద కుటుంబానికి 25 కిలోల బియ్యము ఐసిఐ గోదావరిఖని శిల్పుల ప్రధాన కార్యదర్శి డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్య చేతుల మీదుగా ఇటుకల స్వరూప కుటుంబానికి అందజేశారు. ఐసి ఐ సోషల్ సర్వీస్ లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగిందని, ఐసిఐ సభ్యుల సంస్థ అధ్యక్షులు రమేష్ అబ్బ తెలిపారు. నిరుపేద కుటుంబానికి సహాయం చేసినందుకు వారి కుటుంబ సభ్యులు భూక్య ప్రవీణ్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గుడిబండ ఎస్సై ను కలిసిన వైఎస్ఆర్సిపి శ్రేణులు



గుడిబండ డిసెంబర్ 05 జనం రిపోర్టర్: గుడిబండ పోలీస్ స్టేషన్ లో నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన రాజకుల్లయప్ప ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాలతో సన్మానం చేసి స్వాగతం పలికారు.వైయస్ఆర్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి బి.శివకుమార్,మందలపల్లి సర్పంచ్ లు ఆశ్వత్ హనుమంతరయప్ప మోరబాగుల్ తిప్పేస్వామి మండల మాజీ డీలర్ అధ్యక్ష్యుడు నాగరాజు తిప్పేస్వామి మాజీ డీలర్ల కరేగౌడ మండల్ బీసీ సెల్ పాండు వైఎస్ఆర్ సీపీ నాయకులు గుడ్డదహళ్లి నాగరాజు కల్లురొప్పం అనంతరాజు కుమార్ దేవరాజు గోపినాయక్ రంగనాథ్ వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు

## కోదండ రెడ్డిని కలిసిన విసం సురేందర్ రెడ్డి



హసన్ పర్తి మండలం డిసెంబర్ 5 జనం రిపోర్టర్: హనుమకొండ పర్యటనకు వచ్చిన రైతు వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి భూమాత చట్టం త్వరలో అమల్లోకి తీసుకురావాలని కోరడం జరిగింది అదేవిధంగా 2 లక్షలు రుణమాఫీ కానీ రైతులకు రుణాలు మాఫీ చేయాలని కోరినాము ఈ కార్యక్రమంలో సభ్యులు కె.వి.ఎన్ రెడ్డి, సునీల్, భవానీ రెడ్డి,గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ జర్నలిస్ట్ లక్ష్మన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపిన తాండూర్ కాంసెన్సీ నవతెలంగాణ రిపోర్టర్ బి సంజీవ్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : తాండూర్ డిసెంబర్ 5 (జనం రిపోర్టర్): తాండూర్ సీనియర్ రిపోర్టర్ అయినటువంటి లక్ష్మణ్ పుట్టినరోజు సందర్భంగా తాండూర్ కాంసెన్సీ పత్రిక మిత్రులు తోటి స్నేహితులు కలిసి కేక్, కట్ చేయించి శాలువలతో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజీవ్ (నవతెలంగాణ ), బుడగ జంగం వెంకటేష్ (అంబెడ్కర్ ప్రజా సంఘం రాష్ట్ర కార్యదర్శి ), మైబూబ్, లాల్ మహమ్మద్, మహమ్మద్ ఫారుక్, దీపక్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ 68 వ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మాట్ల వెంకటస్వామి



హసన్ పర్తి మండలం డిసెంబర్ 5 జనం రిపోర్టర్ : నేడు ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలోఉదయం 11గంటలకు జరిగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మాట్ల వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముల్కనూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అంబేద్కర్ సంఘం నాయకులు,ప్రజాసంఘాల నాయకులు,రాజకీయ పార్టీల నాయకులు,ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళసంఘాల నాయకులు,కళాకారులు హాజరై అంబేద్కర్ కు ఘన నివాళులర్పించాలని తెలియజేశారు

## ఏఐటియుసి పూర్వ అధ్యక్షులు వై.గట్టయ్య ని పరామర్శించిన సింగరేణి సిఎండి బలరాం నాయక్....



**రామగుండం/డిసెంబర్ 05(జనం రిపోర్టర్):** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి పూర్వ అధ్యక్షులు, కామ్రేడ్ వై.గట్టయ్య ని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం నిన్న రాత్రి పది గంటలకు గట్టయ్య ఇంటికి వెళ్ళి పరామర్శించడం జరిగింది. సి.ఎం.డి. గట్టయ్య ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మాట్లాడడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ కు చెందిన ముగ్గురు జనరల్ మేనేజర్ లతో పాటు ఇతర అధికారులు ఉన్నారు.

## పింగిలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



హసన్ పర్తి మండలం డిసెంబర్ 5 జనం రిపోర్టర్: పెంబర్తి గ్రామానికి చెందిన హనుమకొండ కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహ రెడ్డి తల్లి పింగిలి సౌదామని దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆయన తో పాటు ఎల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు భాషబోయిన కుమారస్వామి, ఎల్లాపూర్ కిసాన్ సెల్ అధ్యక్షులు బొడ్డిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, 65 డివిజన్ కాంటెస్ట్ కార్పోరేటర్ మానుపాటి రజిత సంపత్, మాజీ ఓసీ సెల్ అధ్యక్షులు మోతే మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది

## కనిగిరిని అర్ధరాత్రి హడలెత్తించిన ఫెంగల్ తుఫాన్

### కనిగిరిలో పొంగి పోర్లినా వాగులు, వంకలు

### ఉదృతంగా పారిన కొత్తురు వాగు రాకపోకలకు అంతరాయం

### కనిగిరి నియోజకవర్గంలో వందలఎకరాలు పంట పొలాలు నీటి మునక

### పంటపొలాలను కనిగిరి పట్టణంలోని కాలనీ వాసులను పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర



(కనిగిరి డిసెంబర్ 5 జనంరిపోర్టర్ ): కనిగిరి ప్రజలను బుధవారం అర్ధరాత్రి తుఫాన్ హడలెత్తించింది. అర్ధ రాత్రినుండి కుండపోత వర్షం కురవడంతో తెల్లవారే సరికి పట్టణంలో ఎటుచూసిన నీరు కనపడటంతో పట్టణలోని ప్రజలు బితెల్లారు. ఎడతెరపి లేకుండ కుండపోత వర్షం కురవడంతో పట్టణంలోని పలు ప్రాంతాలలో ఎక్కడికక్కడ నీరు నిలిసిపోయాయి. లోతట్టు ప్రాంతాలలో ఇండ్లలోకి నీరుచేరడంతో ప్రజలు పలు ఇబ్బందులకు గురయ్యారు. కనిగిరి పట్టణంలోనే కాకుండా నియోజకవర్గంలోని హనుమంతునిపాడు, వెలిగండ్ల, సిఎస్ పురం, పామూరు, పిసిపల్లి మండలాల్లో ఇదే పరిస్థితి. ఆయా మండలాల్లో కూడ వందలాది ఎకరాలు పంటపొలాలు నీట మునిగాయి. పంటలు నీట మునగడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.భారీ వర్షం కారణంగా కనిగిరి పట్టణంలోని గురువారం ఉదయం కోత్తురులో వాగు ఉదృతంప్రవహించడంతో కనిగిరి -పామూరు రూటులో వాహనాలు రాకపోకలు సుమారు రెండు గంటలపాటు నిలిసిపోయాయి.అక్కడ వాగు ఉదృతం విషయం తెలుసుకున్న ఆర్డీఓ, సిఐలు అక్కడ చేరుకొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. అర్ధరాత్రినుండి వర్షం కురవడం గమనించిన స్థానిక శ్యాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఎక్కడిక్కకడ అధికారులను రంగంలోకి దించారు. స్వయంగా ఆయనే పట్టణంలోని ప్రతి వార్డులో తిరిగి పర్యవేక్షణచెయ్యడమే కాకుండ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పలు గ్రామాలలో తిరిగి పంటపొలాలను పరిశీలించారు. నష్టపోయిన రైతులను టిడిపి కూటమి ప్రభుత్వం ఆదు కుంటుందని వారికీ భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యేతోపాటు మున్సిపాల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తోపాటు అధికారులు ఉన్నారు

## అయ్యప్ప స్వాములకు మినరల్ వాటర్ మిషన్ వితరణ



అమరచింత వనపర్తి డిసెంబర్ 5 జనం రిపోర్టర్: అయ్యప్ప దీక్షలో ఉన్న స్వాములకు అమరచింత వాస్తవ్యులు సూర్యచంద్ర ఫౌండేషన్ చైర్మన్ దుబాయ్ నారాయణ రెడ్డి కుమారుడు వెంకటేశ్వర్ రెడ్డి గారు(సూర్య చంద్ర ఫౌండేషన్ ) స్వచ్ఛత మినరల్ వాటర్ మిషన్ అమరచింత సన్నిధానముకు గురువారం వితరన చేశారు. దీక్ష సమయంలో స్వాములకు స్వచ్ఛమైన నీరు అందించేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. వాటర్ మిషన్ అందజేసిన దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వాముల ఆలయ కమిటీ మరియు భక్త బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు క్యామ భాస్కర్ మేడం కృష్ణయ్య వెంకటేష్ రమేష్ నాయుడు రవికాంత్ తో పాటు కన్నె స్వాములు పాల్గొన్నారు.

## 145 గ్రీన్ ఫీల్డ బ్రౌన్ ఫీల్డ్ ప్రాజెక్టుకు అనుమతి



**ఏలూరు/డిసెంబర్ 05(జనం రిపోర్టర్):** ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ కుమార్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రూ.5.65 లక్షల కోట్ల అంచనా వ్యయంతో 145 గ్రీన్ ఫీల్డ్, బ్రౌన్ ఫీల్డ్ ప్రాజెక్టులకు అనుమతి. కేంద్ర పెట్రోలియం, నేచురల్ గ్యాస్ శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి వెల్లడి. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా బదులిచ్చిన మంత్రి. కేంద్ర ప్రభుత్వం రూ.100 కోట్లు, అంత కంటే ఎక్కువ ఖర్చుతో రూ. 5.65 లక్షల కోట్ల అంచనా వ్యయంతో 145 ప్రాజెక్టులను ఆమోదించిందని, వీటిలో రూ.2.84 లక్షల కోట్ల వ్యయంతో 78 నూతన గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టులు, రూ.2.81 లక్షల కోట్ల వ్యయంతో 67 బ్రౌన్‌ఫీల్డ్ ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నట్లు కేంద్ర పెట్రోలియం, నేచురల్ గ్యాస్ శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి ప్రకటించారు. దేశంలో ఆయిల్, నేచురల్ గ్యాస్ కంపెనీల ద్వారా గ్రీన్‌ఫీల్డ్, బ్రౌన్‌ఫీల్డ్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఎలాంటి మార్గదర్శకాలు జారీ చేసిందని, ఈ ప్రాజెక్ట్‌ల ఏర్పాటుకు అనుమతులు, ప్రాజెక్టుల స్థాపనలో నిబంధనలను ఉల్లంఘిస్తున్న కంపెనీలను గుర్తించడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం లోక్ సభలో అడిగిన ప్రశ్నకు మంత్రి హర్దీప్ సింగ్ పూరి లిఖిత పూర్వకంగా బదులిచ్చారు. గ్రీన్‌ఫీల్డ్, బ్రౌన్‌ఫీల్డ్ ఏర్పాటుకు సంబంధించి సంబంధిత చమురు, గ్యాస్ కంపెనీ బోర్డులు నిర్ణయం తీసుకుంటాయని, తద్వారా ప్రభుత్వ పాత్ర సులభతరం చేశామని, గ్రీన్‌ఫీల్డ్, బ్రౌన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్‌ల ఏర్పాటుకు వాటి స్వభావాన్ని బట్టి పర్యావరణం, అటవీ, కోస్టల్ రెగ్యులేటరీ జోన్ , వన్యప్రాణుల క్లియరెన్స్ తీసుకోవాలని, భూ సేకరణ, మార్గం హక్కు , వినియోగ హక్కు , పేలుడు, భద్రతకు సంబంధించిన అనుమతులు తీసుకోవాల్సి ఉందని మంత్రి సమాధానం ఇచ్చారు. 2014 నుండి రూ.4.86 లక్షల కోట్ల అంచనా వ్యయంతో రూ.100 కోట్లు, అంతకంటే ఎక్కువ వ్యయంతో మొత్తం 379 ప్రాజెక్టులు పూర్తయ్యాయని, వీటిలో రూ.2.52 లక్షల కోట్ల వ్యయంతో కూడిన 225 గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టులు కాగా, రూ.2.34 లక్షల కోట్ల వ్యయంతో కూడిన 154 బ్రౌన్ ఫీల్డ్ ప్రాజెక్టులు ఉన్నాయని మంత్రి తెలిపారు. ఆయిల్ - గ్యాస్ %జూరాజు%ల ప్రాజెక్ట్‌ల అమలు స్థితిని అంచనా వేయడానికి పటిష్టమైన ఆన్‌లైన్ మానిటరింగ్ సిస్టమ్ కలిగి ఉందని, ఆన్‌లైన్ ప్రాజెక్ట్ మానిటరింగ్ పోర్టల్ ద్వారా ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, ప్రాజెక్ట్‌లను సకాలంలో పూర్తి చేయడం కోసం ప్రభుత్వం పర్యవేక్షిస్తుందని మంత్రి బదులిచ్చారు.



## సీసీ రోడ్ల ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి/డిసెంబర్ 05(జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలో సీసీ రోడ్లను ప్రారంభించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు నియోజకవర్గం లో జనవరి నాటికి సీసీ రోడ్లు అన్ని పూర్తవుతాయాని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## జాతీయ ఆదివాసి పాస్టర్స్ ఐక్యవేదిక కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు




సెమీ క్రిస్టమస్ మహోత్సవం ఆహ్వానం మేరకు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు



**బుట్టాయిగూడెం/డిసెంబర్ 05(జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం ఆంధ్రప్రదేశ్,తెలంగాణ, ఒరిస్సా, ఛత్తిస్ గడ్ రాష్ట్రంలో జాతీయ ఆదివాసి పాస్టర్ ఐక్యవేదిక




పాల్గొన్నారు... సెమీ క్రిస్టమస్ సందర్భంగా కేక్ కటింగ్ చేసి మహోత్సవ కార్యక్రమంలో ప్రారంభించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పాస్టర్లను ఉద్దేశిస్తూ పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రసంగించారు..ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి , నియోజవర్గ స్థాయి ఆదివాసి పాస్టర్స్ పాల్గొనడం జరిగింది...

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు



హసన్ పర్తి మండలం డిసెంబర్ 5 జనం రిపోర్టర్: మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి కుమారుడు జీవన్ రెడ్డి అశ్విని వివాహ మహోత్సవానికి హాజరై నూతన దంపతులిద్దరిని ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎల్లాపూర్ కిసాన్ సెల్ అధ్యక్షులు బొడ్డిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కాంటెస్ట్ కార్పొరేటర్ మానుపాటి రజిత సంపత్ ,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు భాషపోయిన కుమారస్వామి, మాజీ ఓసి సెల్ అధ్యక్షులు మోతె మధుసూదన్ రెడ్డి,మెరుగు శీను, తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి లో సమస్యలను పరిష్కరించండి.....



**రామగుండం/డిసెంబర్ 05(జనం రిపోర్టర్):** పెద్దపల్లి లో జరిగిన యువ వికాస సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి వినతి పత్రం ఇచ్చిన గుర్తింపు సంఘం ఏఐటీయుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య. సింగరేణి లో కార్మికుల ముఖ్యమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం పెద్దపల్లి లో జరిగిన యువ వికాస బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేయడం జరిగిందని, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. ముఖ్యంగా సింగరేణి లో కార్మికులు పదవి విరమణ చేసిన అనంతరం తన శేష జీవితాన్ని ప్రశాంతంగా గడిపేందుకు ఉండేందుకు నివాస యోగ్యమైన ఇల్లు లేదని, వారు ఇల్లు లేక అనేక అవస్తలు పడుతున్నారని, వారు సర్వీస్ నుండి పదవి విరమణ కాకముందే ప్రతి ఉద్యోగికి 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇవ్వడం తో పాటు, ఇల్లు నిర్మించుకునేందుకు 30లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణం మంజూరు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సింగరేణి యాజమాన్యం కు ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. అదే విధంగా గోదావరిఖని లో సింగరేణి ఆర్థిక సహకారంతో 500 కోట్ల రూపాయల తో నిర్మించిన మెడికల్ కాలేజీ లో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు 5 గురికె మెడికల్ కోర్సుల్లో ప్రవేశం కల్పించారని, కనుక కనీసం 25 మంది కి మెడికల్ కాలేజీ లో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు అడ్మిషన్లు పెంచి ఇవ్వాలని ఆయన కోరారు. సింగరేణి లో కార్మికుల అలవెన్సుల పై ఆదాయపు పన్ను రికవరి కావడం వల్ల వారు చాలా ఆర్థికంగా నష్టపోతున్నారని, కోల్ ఇండియా లో కార్మికుల కు, అధికారులకు, సింగరేణి లో అధికారులకు యాజమాన్యమే పెర్క్ పై ఆదాయపు పన్ను చెల్లిస్తున్నారని, సింగరేణి లో కార్మికుల పెర్క్ పై ఆదాయపు పన్ను ను యాజమాన్యం చెల్లించే విధంగా ప్రభుత్వం ద్వారా యాజమాన్యం కు తగిన ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రం, ముస్కె సమ్మయ్య, శ్రీ రాంపూర్ బ్రాంచి కార్యదర్శి బాజి సైదా, సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పురస్కారాలకు దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు ఎంపిక...



**రామగుండం/డిసెంబర్ 05(జనం రిపోర్టర్):** దళిత సాహిత్య అకాడమీ నూఢిల్లీ వారి క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే, భగవాన్ బుద్ధ జాతీయ పురస్కారాలకు పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసికి చెందిన సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు , సమత ఫౌండేషన్ నిర్వాహకులు మార్షల్ దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు ఎంపికయ్యారు. ఈ మేరకు డిసెంబర్ 8న.దేశ రాజధాని న్యూఢిల్లీలో భగవాన్ బుద్ధ, డాక్టర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే పురస్కారాల ప్రధానోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎస్ పి సుమనాక్షర్, డాక్టర్ జై సుమనాక్షర్ లు హాజరై దేశంలో వివిధ రంగాలలో సేవలందించిన వారికి అవార్డులు ప్రధానం చేయనున్నట్లు దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ మను గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పోతురాజు కు గ్రామ పొంగళ్లు అనాసాగరం మునేరు పంట కాలువ వద్ద రైతులు, కూటమి నేతలతో కోలాహలం

### పొంగళ్ళు కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**ఎన్టీఆర్ జిల్లా, నందిగామ/డిసెంబర్ 05(జనం రిపోర్టర్):** నందిగామ శివారు అనాసాగరం మున్నేరు పంట కాలువ వద్ద వెలసి ఉన్న పోతురాజు గురువారం గ్రామపొంగళ్ల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మరియు కూటమి నేతలు పాల్గొన్నారు. ఈ క్రమంలో విప్ ఎమ్మెల్యే తంగిరాల ను గ్రామస్తులు దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాలతో స్వాగతించారు. మేళతాలాలు, మంగళ వాయిద్యాలతో గ్రామస్థులు ఊరేగింపుగా పోతురాజు సన్నిధికి చేరుకుని పొంగళ్లు పొంగించి నైవేద్యం అర్పించారు.

## ఆల్ ఇండియా తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బిసి,మైనార్టీ, సంక్షేమ సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షునిగా జి.వెంకటేష్యాదవ్..!!

**నియమించిన ఆలిండియా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు విజయభాస్కర్..!!**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి వికారాబాద్ డిసెంబర్ 5 (జనం రిపోర్టర్): తెలంగాణ రాష్ట్రంలో ఆల్ ఇండియా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా కమిటీ ఏర్పాటు చేసిన సందర్భంగా పెద్దలు పూజలు జ్యోతిరావు పూలే, మరియు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కొమరం భీమ్, డాక్టర్ అబ్దుల్ కలాం ఆశయాలు అనుకూలంగా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టి, బిసి,మైనార్టీలకు సేవ చేస్తారని భావిస్తూ వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలంలింగంపల్లి గ్రామానికి చెందిన జి.వెంకటేష్ యాదవ్ ను నియమిస్తున్నట్లు ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ రాష్ట్ర సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొత్త విజయభాస్కర్ తెలిపారు.

## పత్తిని సీసీఐ ద్వారా మాత్రమే అమ్ముకోవాలి

**క్వింటా రూ.7,521 మద్దతు ధరతో కొనుగోలు**

**దళారుల చేతిలో రైతులు మోసపోకుండా ఉండేందుకే కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టింది**

**పత్తి కొనుగోళ్ల ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వొద్దు**



ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్ల /డిసెంబర్ 05(జనం రిపోర్టర్): రైతులు పత్తి పంటను సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు. ఎన్టీఆర్ జిల్లా, నందిగామ నియోజకవర్గం,కంచికచర్ల మార్కెట్ యార్డ్ నందు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సౌమ్య సూచించారు. గతంలో నందిగామ లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో నుండి పత్తిని రైతులు గుంటూరుకు తీసుకెళ్లాలని రైతులకు చెప్పడం సమంజసం కాదన్నారు. జిల్లా సమీక్ష సమావేశం కూడా ఈ విషయాన్ని కలక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. ఇది రైతు ప్రభుత్వం అని అధికారులు బాధ్యతతో వ్యవహరించి రైతులకు మేలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పత్తికి క్వింటాల్కు రూ.7,521 ప్రభుత్వం ధర ప్రకటించిందని, రైతులు తమ పత్తిని తేమ శాతం తక్కువగా ఉండేలా ఆరబెట్టి, చెత్తాచెదారం లేకుండా శుద్ధి చేసి కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. సీసీఐ కొనుగోలు కేంద్రంలో అమ్మని రైతులకు ప్రైవేలు కొనుగోలులో కూడా నష్టం జరగకుండా చూడాలన్నారు. అంతకుముందు రైతులతో మాట్లాడి ధర, విక్రయ పద్ధతిని అడిగి తెలుసుకున్నారు. యార్డులో ప్రవేశం మొదలు తేమ శాతం పరీక్ష పరిశీలన, తూకం, విక్రయం ధర, రైతుల వేలిముద్రతో కూడిన ఆధార్ అనుసంధానం, ఓటీపీ విధానాన్ని కంప్యూటర్లో తంగిరాల సౌమ్య ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడి రైతులకు ఎన్ని రోజుల్లో డబ్బులు ఖాతాల్లో జమ అవుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు, కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## పింగిలి వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆరూరి



హసన్ పర్తి మండలం డిసెంబర్ 5 జనం రిపోర్టర్: హసన్ పర్తి మండలం లోని పెంబర్తి గ్రామానికి చెందిన హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్రాం నరసింహా రెడ్డ తల్లి గారైన పింగిలి సౌదామిని దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ వారి వెంట మల్లారెడ్డిపల్లి పిఎసిఎస్ చైర్మన్ జక్కు రమేష్ గౌడ్, హసన్ పర్తి పిఎసిఎస్ చైర్మన్ బిల్లా ఉదెయ్ రెడ్డి, మదన్ గౌడ్, స్థానిక నాయకులు,కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## వికారాబాద్ బస్ స్టాండ్ లో ప్రజాపాలన వార్షికోత్సవాలు..

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్..!!**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 5 (జనం రిపోర్టర్): తెలంగాణ రాష్ట్రంలో వికారాబాద్ జిల్లాలో ఇప్పటివరకు 2 కోట్ల 33 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారు.. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మహిళకు ఆర్టిసి వెళ్లడానికి మంచి సౌకర్యం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆర్ గ్యారంటీలను తొందరలోనే పూర్తి చేస్తామని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్థం సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కౌన్సిలర్లు వికారాబాద్ డిపో మేనేజర్ ఆర్టిసి అధికారులు పాల్గొన్నారు.

## మొయినాబాద్,చిలుకూరు గురుకులాలను తనిఖీ చేసిన : ఐఏఎస్ అలుగు వర్షిణి మరియు చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి మొయినాబాద్ డిసెంబర్ 5 (జనం రిపోర్టర్): చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం చిలుకూరు మరియు మొయినాబాద్ లో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలనుతెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకులాల ముఖ్య కార్యదర్శి అలుగు వర్షిని మరియు స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ఆకస్మికంగా తనిఖీ చేసి పౌష్టికాహారం అలాగే ఆహారం ఆహార నాణ్యత గురించి విద్యార్థులతో మాట్లాడి తెలుసుకొని వారితో పాటు భోజనం చేశారు... ఈ సందర్భంగా మీకు ఏమైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య విద్యార్థులతో అన్నారు...

# భూ వివాద రహిత గ్రామాలు లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు

**ఈ నెల 6 నుంచి జనవరి 8 వరకు అత్యంత పకడ్బందీగా గ్రామాల్లో నిర్వహణ**

**దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలనూ పరిష్కరిస్తాం**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



న్టీఆర్ జిల్లా, విజయవాడ /డిసెంబర్ 05(జనం రిపోర్టర్): రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా విస్తృత ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ నెల 6వ తేదీ నుంచి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమన్వయ, సన్నద్ధత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, విజయవాడ సెంట్రల్, తిరువూరు శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, కొలికపూడి శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు తదితరులు హాజరయ్యారు. ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా రెవెన్యూ సదస్సులను విజయవంతం చేసేందుకు సిద్ధమైన కార్యాచరణ



ప్రణాళిక, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, వివిధ శాఖల అధికారుల ప్రత్యేక బృందాలు తదితరాలపై సమావేశంలో చర్చించారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశా మీడియాతో మాట్లాడుతూ అధికారుల బృందాలే గ్రామాలను సందర్శించి ప్రజల వద్దకు వెళ్లి రెవెన్యూ, భూ సమస్యలను తెలుసుకొని వీలైనంత త్వరగా పరిష్కరించే లక్ష్యంతో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకూ, కోర్టుకేసులకు పరిష్కారం చూపేలా సదస్సులను నిర్వహించనున్నట్లు వివరించారు. ఇప్పటికే పరిష్కరించిన సమస్యలను కూడా ప్రజలకు వివరించి, ఫీడ్బ్యాక్ తీసుకోవడం జరుగుతుందని, అవసరమైతే పునఃపరిశీలన చేయడం జరుగుతుందన్నారు. నిర్దేశ షెడ్యూల్ ప్రకారం తహశీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వో, మండల సర్వేయర్, రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ప్రతినిధితో పాటు అవసరం మేరకు అటవీ, దేవాదాయ శాఖల అధికారులు కూడా గ్రామానికి వెళతారన్నారు. ఏ రోజు ఏ గ్రామంలో సదస్సు జరుగుతుందనే విషయాన్ని గ్రామపంచాయతీ, టాం టాం, కరపత్రాలు తదితరాల ద్వారా ముందే తెలియజేయడం జరుగుతుందన్నారు. అన్ని పిటిషన్లను ఆన్లైన్లో రిజిస్టర్ చేసి, నిర్దేశ సమయంలోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. సదస్సులను అత్యంత పకడ్బందీగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తెచ్చేందుకు ప్రజాప్రతినిధుల సహకారంతో అధికార యంత్రాంగం కృషిచేస్తుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఇదో గొప్ప కార్యక్రమం: ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే, బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల భూ సమస్యలకు సత్వర పరిష్కారం చూపే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, ఇదో గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు. ఈ సదస్సుల నిర్వహణకు ప్రభుత్వం స్పష్టమైన విధివిధానాలను ఖరారుచేసిందని, సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గతంలో రీ సర్వే పేరిట జరిగిన కార్యక్రమంలో కొన్ని కొత్త సమస్యలు ఎదురై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. వాటికి కూడా ఈ సదస్సుల్లో పరిష్కారం లభిస్తుందన్నారు. అత్యంత పారదర్శకంగా సదస్సుల నిర్వహణ: ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని.. రైత్వారీ పట్టాభూమి అయినా సెక్షన్ 22 (ఏ)లో ఉండటం వంటి సమస్యలు ఉన్నాయని.. ఇలాంటి వాటికి సదస్సుల్లో సంతృప్తికర పరిష్కారం లభించనుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఓ గొప్ప ఉద్దేశంతో నిర్వహిస్తున్న సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ, తిరువూరు, నందిగామ ఆర్డీవోలు కావూరి చైతన్య, కె.మాధురి, కె.బాలకృష్ణ, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారులు తదితరులు హాజరయ్యారు. ప్రజల సమస్యలకు సంతృప్తికర పరిష్కారం: ఇన్ఛార్జ్ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్.రెవెన్యూ సదస్సులపై జరిగిన సమన్వయ సమావేశానికి జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్గా హాజరై మాట్లాడారు. ప్రజల భూ సమస్యలకు సంతృప్తికర పరిష్కారం చూపేందుకు కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు రూపకల్పన చేసిందని తెలిపారు. ప్రజలు ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా అధికారులే ప్రజల వద్దకు వెళ్లి వారి రెవెన్యూ, భూ సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం జరుగుతుందన్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు కృషిచేయాలన్నారు. ఇంతమంచి కార్యక్రమాన్ని రూపొందించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా సమావేశానికి వర్చువల్గా హాజరైన జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల సమస్యలను పారదర్శకతతో, జవాబుదారీతనంతో పరిష్కరించేలా కలిసికట్టుగా కృషిచేద్దామని.. తప్పులను సరిచేసే క్రమంలో కొత్త తప్పులు జరక్కుండా చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరముందని పేర్కొన్నారు.

## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మద్గుల్ చిట్టంపల్లి లోని డి పి ఆర్ సి భవనంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్..!!







వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 5 (జనం రిపోర్టర్): జిల్లా ఐసిడిసి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, శిశు సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముక్తార్ శంషాద్ బేగం, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, దివ్యాంగులు. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ దివ్యాంగుల ప్రపంచ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన మీ అందరికీ ధన్యవాదాలు. దివ్యాంగులు మిగిలిన అందరితో సమానం. సమాజంలో వారు కూడా భాగం. దివ్యాంగులు గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురయ్యారు. మానవత్వంతో ఇప్పుడు సహాయం చేద్దామంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగా లేవు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఇప్పుడు ఏ మంచి పని చేద్దామన్నా రాష్ట్ర ప్రభుత్వానికి వీలు కాని పరిస్థితి. అయినప్పటికీ రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు వస్తున్నాయి. ఇచ్చిన ఆరు గ్యారంటీలలో నాలుగు అమలు చేస్తున్నారు. ఆర్థిక పరిస్థితి మెరుగైతే మిగిలిన హామీలను అమలు చేస్తారు. కొంత కాలం ఓపిక పడితే అందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయి. దివ్యాంగుల పట్ల మానవత్వం ఉండాలి, వారిని మనతో సమానంగా చూడాలి, అంతేకానీ చిన్న చూపు ఉండకూడదు. ఏ సమస్యల నైనా విస్మరించవచ్చు కాని దివ్యాంగుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించరాదు. దివ్యాంగుల సమస్యలను పట్టించుకోని వారే నిజమైన అంగవైకల్యం ఉన్నవారు. గతంలో దివ్యాంగులకు పెన్షన్ లేని కారణంగా ఇబ్బందులు పడేవారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలు పెన్షన్ ఇస్తుండడంతో ప్రస్తుతం ఇబ్బందులు తగ్గాయి. దివ్యాంగులు ఒకరిపై ఆధారపడకుండా స్వంతంగా బతకడానికి అవసరమైన ప్రయత్నాలు చేయాలి. ప్రభుత్వ ఉద్యోగాలలో స్పెషల్ కోటాను సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో స్వంతంగా వ్యాపారులు చేసుకుని స్వతంత్రంగా, ఆత్మగౌరవంతో బతకాలి.వికలాంగులు తమ లోపాన్ని అధిగమించి అనేక రంగాలలో రాణిస్తున్నారు. అంగవైకల్యాన్ని అధిగమించి స్టిఫెన్ హాకింగ్ ప్రపంచ ప్రసిద్ధ భౌగోళిక శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారు. ప్రభుత్వ పరంగా మీకు సహాయం చేయడానికి నేను ఎల్లప్పుడూ సిద్ధం. మా గ్యాక్ ట్రస్ట్ ద్వారా దివ్యాంగులకు ట్రై సైకిల్ లు, ఇతర పరికరాలు కావలసిన వారికి చేయూత అందిస్తాను ఈ సందర్భంగా దివ్యాంగుల క్రీడలలో విజేతలకు స్పీకర్ బహుమతులు అందజేశారు. అంగన్వాడీ పిల్లలకు యూనిఫాం దుస్తులను పంపిణీ చేశారు.

## పిఎస్ఎల్వి సి -59 రాకెట్ ప్రయోగం విజయవంతం

అమరావతి : పిఎస్ఎల్వి సి -59 రాకెట్ ప్రయోగం విజయవంతమైందని ఇస్రో ప్రకటించింది. గురువారం సాయంత్రం 4.04 నిమిషాలకు ఆంధ్రప్రదేశ్లోని శ్రీహరికోట నుండి ఈ రాకెట్ను ప్రయోగించగా.. నిప్పులు కక్కుతూ నింగిలోకి దూసుకువెళ్లింది. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోబా3 ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి కచ్చితంగా తీసుకువెళ్లిందని అధికారులు తెలిపారు. పిఎస్ఎల్వి రాకెట్లోని ప్రోబా 3 మిషన్లోని రెండు ఉపగ్రహాలు విజయవంతంగా విడిపోయాయని ఇస్రో ఓ ప్రకటనలో తెలిపింది. దీంతో ఈ ప్రయోగం విజయవంతమైందని తెలిపింది. సూర్యుడి ఉపరితలంతో పాటు సూర్యకిరణాలను అధ్యయనం చేసేందుకు ఈ ప్రయోగం చేపట్టినట్లు ఇస్రో పేర్కొంది. ప్రయోగం అనంతరం శాస్త్రవేత్తలు, అధికారులు పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు.

## మైనారిటీల రక్షణలో విఫలమైన యూనస్ ప్రభుత్వం

న్యూఢిల్లీ : హిందువులు సహా మైనారిటీల రక్షణలో యూనస్ ప్రభుత్వం విఫలమైందని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పేర్కొన్నారు. ఈ ఏడాది ఆగస్టులో ఆమె బంగ్లాదేశ్ నుండి పారిపోయి భారత్లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. అమెరికాలోని న్యూయార్క్లో జరిగిన ఒక కార్యక్రమంలో మొదటిసారి వర్చువల్గా పాల్గొని ప్రసంగించారు. 1975లో తమ తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ను హత్య చేసినట్లే తనను మరియు తన సోదరి షేక్ రెహానాను హత్య చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. యూనస్ది అధికార వ్యామోహం అని, బంగ్లాదేశ్లోని ప్రార్థనా స్థలాలపై దాడి జరుగుతోందని, ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కోవడంలో తాత్కాలిక ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. తాను బంగ్లాదేశ్ ప్రధానిగా చివరి రోజు అధికారిక నివాసంలో ఉండగా పెద్దసంఖ్యలో నిరసనకారులు చుట్టుముట్టారు. తాను ఆదేశిస్తే.. భద్రతా సిబ్బంది కాల్పులు జరిపేవారని అన్నారు. అయితే కాల్పులు జరిగితే చాలా మంది మరణించేవారని అన్నారు. ప్రాణనష్టం జరగకూడదనే ఉద్దేశంతోనే తాను 25 నుండి 30 నిమిషాల్లో ఢాకా నుండి బయలుదేరి భారత్కు వచ్చేశానని హసీనా అన్నారు.

## కేబినెట్ విస్తరణ చేపట్టిన హేమంత్ సోరెన్

రాంచీ : జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ గురువారం 11 మంది మంత్రులతో తన మంత్రివర్గ విస్తరణ చేపట్టారు.రాజ్భవన్లో జరిగిన ప్రమాణస్వీకారోత్సవంలో గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ వారితో ప్రమాణం చేయించారు. పాలక పార్టీ జార?ండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) నుండి ఆరుగురు, కాంగ్రెస్ నుండి నలుగురు, రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జెడి) నుండి ఒకరిని కేబినెట్లోకి తీసుకున్నారు. అయితే శాఖల కేటాయింపు జరగాల్సి వుంది. జెఎంఎం నుండి చైబాసా ఎమ్మెల్యే దీపక్ బిరువా, ఘట్సిల ఎమ్మెల్యే రాందాస్ సోరెన్,. గిరిదిహ్ ఎమ్మెల్యే సుదివ్య కుమార్, బిష్ణుపూర్ ఎమ్మెల్యే చమ్రలిండా, గోమియా ఎమ్మెల్యే యోగేంద్ర ప్రసాద్, మధుపూర్ ఎమ్మెల్యే హఫీజుల్ హసన్లు మంత్రులుగా ప్రమాణం చేశారు. కాంగ్రెస్ నుండి దీపికా పాండే సింగ్, ఇర్ఫాన్ అన్సారీ, రాధాకృష్ణ కిషోర్, శిల్పి నేహా టిర్కీలను కేబినెట్లోకి తీసుకున్నారు. తాము మంత్రి వర్గంలో భాగం కాదని ఇటీవల సిపిఐ (ఎంఎల్) ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య ప్రకటించిన సంగతి తెలిసిందే. నాలుగు సీట్లు గెలుచుకున్న ఆర్జెడికి వారి కోటాలో ఓ మంత్రి పదవి లభించింది. గొడ్డా అసెంబ్లీ నియోజకవర్గం నుండి మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన సంజయ్ ప్రసాద్ యాదవ్ కేబినెట్ మంత్రిగా ప్రమాణం చేశారు. ఇటీవల జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలలో 81 అసెంబ్లీ స్థానాల్లో, జెఎంఎం నేతృత్వంలోని ఇండియా కూటమి 56 సీట్లు గెలుచుకుంది. జెఎంఎం 34, కాంగ్రెస్ 16, ఆర్జెడి 4, సిపిఐ (ఎంఎల్) 2 సీట్లు గెలుచుకున్నాయి. ఎన్డిఎ కేవలం 24 సీట్లు మాత్రమే గెలుచుకుంది.

## అదానీ స్కాంపై ఇండియా బ్లాక్ నిరసన

న్యూఢిల్లీ : అదానీ కుంభకోణంపై సంయుక్త పార్లమెంటరీ విచారణ (జెపిసి) చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ గురువారం పార్లమెంటు ఆవరణలో నిరసన చేపట్టింది. నిరసనలో భాగంగా "మోడీ, అదానీ ఏక్ హై, అదానీ సేఫ్ హై" అని రాసి వున్న స్టిక్కర్లను, నల్లని జాకెట్లను ధరించారు. పార్లమెంటు ఎదుట బైఠాయించి, మోడీ, అదానీలకు వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. ప్రియాంక గాంధీ సహా ప్రతిపక్ష ఎంపిలందరూ ఈ నిరసనలో పాల్గొన్నారు. అయితే ఈ ఆందోళనకు టిఎంసి దూరంగా ఉంది. అదానీపై ప్రధాని మోడీ దర్యాప్తు చేపట్టరని, ఎందుకంటే అది స్వయంగా తనపైనే విచారణకు ఆదేశించినట్లవుతుందని లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. ' మోడీ ఔర్ అదానీ ఏక్హై, దో నహీ హై, ఏక్ హై ' అంటూ నిరసన తెలిపారు. అదానీ స్కామ్తో భారతీయ వ్యాపారవేత్తల ప్రతిష్ట ప్రశార్థకంగా మారిందని కాంగ్రెస్ ఎంపి గుర్జీత్ సింగ్ ధ్వజమెత్తారు ఓ వ్యక్తి దేశ ప్రతిష్టను కించపరిచాడని, దేశం యావత్తు అదానీపై నిషేధం విధించిందని మండిపడ్డారు. ప్రధాని సమాధానం చెప్పాలని, జెపిసి ఏర్పాటు చేయాలని అన్నారు. లంచం, మోసం నేరారోపణలపై అమెరికా కోర్టులో దాఖలైన అభియోగ పత్రంపై పార్లమెంటులో చర్చ జరపాలని, ఈ అంశంపై ప్రధాని మోడీ సభలో మాట్లాడాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే.

## షిండేశకం ముగిసింది.. ఎప్పటికీ సిఎం కాలేరు



ముంబయి : మహారాష్ట్ర ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండేపై శివసేన (యుబిటి) నేత సంజయ్ రౌత్ గురువారం విరుచుకుపడ్డారు. షిండే శకం ముగిసిందని, ఆయన మళ్లీ ఇక ఎప్పటికీ ముఖ్యమంత్రి కాలేరని ఎద్దేవా చేశారు. మహాయుతి కూటమి బుధవారం దేవేంద్ర ఫడ్నవీస్ను తదుపరి ముఖ్యమంత్రిగా, షిండేను ఉప ముఖ్యమంత్రిగా ప్రకటన విడుదల చేసిన తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. షిండేను బిజెపి పావులా వాడుకుందని, ఇప్పుడు పక్కకు విసిరేసిందని సంజయ్ రౌత్ ఎద్దేవా చేశారు. షిండే శకం ముగిసిపోయి రెండేళ్లు అయ్యిందని, ఇప్పుడిక ఆయన అవసరం బిజెపికి లేదని అన్నారు. షిండే మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాలేరని చెప్పారు. అవసరసమైతే షిండే పార్టీని కూడా బిజెపి విచ్ఛిన్నం చేయగలదని.. ఇది ప్రధాని మోడీ రాజకీయ పంథా అని అన్నారు. స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ.. 15 రోజులైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయారు. అంటే వారి కూటమిలో ఏదో లోపం ఉందని అర్థమౌతుందని అన్నారు. ఇవాళ కాకపోతే తర్వాతైనా బయటికి వస్తుందని చెప్పుకొచ్చారు.

## ఫైళ్ల దహనం వ్యవహారం....
# విచారణ వేగవంతం చేసిన పోలీసులు



ఇటీవల కృష్ణా నది కరకట్టపై ప్రభుత్వ ఫైళ్ల దహనం వ్యవహారం తీవ్ర కలకలం రేపింది. ఆ ఫైళ్లపై మాజీ మంత్రి పెద్దిరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(పీసీబీ) మాజీ చైర్మన్ సమీర్ శర్మ ఫొటోలు ఉన్నట్టు గుర్తించారు. దీనిపై నిగ్గు తేల్చేందుకు పోలీసులు విచారణను వేగవంతం చేశారు. ఇవాళ విజయవాడలోని పీసీబీ ప్రధాన కార్యాలయంలో పోలీసులు విచారణ జరిపారు. పీసీబీలోని ఏడు విభాగాల అధికారులను పోలీసులు ప్రశ్నించారు. కార్యాలయం నుంచి ఫైళ్లు బయటికి వెళ్లడంపై ప్రశ్నించారు. ఫైళ్లు, హార్డ్ డిస్కులు బయటికి వెళ్లడంలో అధికారుల పాత్రపై విచారణ చేపట్టారు. దహనం చేసిన ఫైళ్లలోని అంశాలు, వాటి ప్రాధాన్యతపై ఆరా తీశారు. ఫైళ్లలోని సమాచారంపై పీసీబీ సిబ్బంది వాంగ్మూలాలు రికార్డు చేశారు.

## వరల్డ్ కప్‌లో ఫ్లాప్ షో..
# శ్రీలంక కెప్టెన్సీకి హసరంగా రాజీనామా



శ్రీలంక టీ20 క్రికెట్ జట్టు కెప్టెన్ వనిందు హసరంగ షాకింగ్ నిర్ణయం తీసుకున్నాడు. టీ20 కెప్టెన్సీకి రాజీనామా చేస్తున్నట్టు గురువారం (జూలై 11) అధికారికంగా తన నిర్ణయాన్ని వెల్లడించాడు. "ఒక ఆటగాడిగా శ్రీలంక తరఫున ఎప్పుడూ నా అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి ప్రయత్నిస్తాను. నా జట్టు కెప్టెన్ కు ఎప్పుడూ మద్దతుగా ఉంటాను". అని ఎస్ఎల్‌సి అధికారిక ప్రకటనలో హసరంగా తెలిపారు. 26 ఏళ్ల ఈ స్పిన్ ఆల్‌రౌండర్ 2024 ఫిబ్రవరిలో శ్రీలంక టీ20 జట్టుకు కెప్టెన్ గా ఎంపికయ్యాడు. విఫలమవుతున్న శనక స్థానంలో అతనికి శ్రీలంక క్రికెట్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పజెప్పారు. హసరంగా కేవలం 10 మ్యాచ్ లకు మాత్రమే కెప్టెన్ గా చేశాడు. వీటిలో శ్రీలంక 6 మ్యాచ్ ల్లో గెలిచి మరో నాలుగు మ్యాచ్ ల్లో ఓడిపోయింది. కెప్టెన్ అయిన కేవలం 5 నెలలకే హసరంగా రాజీనామా చేయడం ఆశ్చర్యకరంగా మారింది. భారత్ తో ఈ నెలాఖరులో టీ20 సిరీస్ కు కుశాల్ మెండిస్ కెప్టెన్ గా ఎంపికయ్యే ఛాన్స్ ఉంది. వెస్టిండీస్, యునైటెడ్ స్టేట్స్‌లో జరిగిన టీ20 వరల్డ్ కప్ లో శ్రీలంక కనీసం సూపర్-8 కు చేరలేకపోయిన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్, సౌతాఫ్రికా జట్లపై ఓడిపోయి గ్రూప్ దశలోనే ఇంటిదారి పట్టింది. దీంతో శ్రీలంక జట్టుపై ఆ దేశంలో విమర్శల వర్షం కురుస్తుంది. ఈ కారణంగానే హసరంగా తన కెప్టెన్సీకి రాజీనామా చేసినట్టు వార్తలొస్తున్నాయి.

## కెమికల్స్‌తో స్వీట్స్..
### ఎమరాల్డ్ స్వీట్ హౌస్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీ



హైదరాబాద్ : కొంతకాలంగా హైదరాబాద్ నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల రెయిడ్స్ కలకలం రేపుతున్నాయి. తాజాగా లోయర్ ట్యాంక్‌బండ్‌లోని ఎమరాల్డ్ స్వీట్ హౌస్‌లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీట్స్ తయారీలో పెద్ద ఎత్తున కెమికల్స్ వాడుతున్నట్లు గుర్తిం చారు. సరైన లేబుల్స్ లేని ముడిసరుకులతోపాటు, కిచెన్ ఏరియా అపరిశుభ్రంగా ఉందని గుర్తించి నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా కెమికల్స్‌తో కూడిన రంగులు కలిసిన 60 కిలోల బెల్లం, నాణ్యత లేని 3 కిలోల జీడిపప్పు సీజ్ చేశారు.

# తిరుమల క్యూలైన్‌లో ఫ్రాంక్ వీడియో... టీటీడీ ఆగ్రహం



తిరుమల శ్రీవారి ఆలయ ప్రాంగణంలో ఫ్రాంక్ వీడియో తీయడంపై టీటీడీ ఆగ్రహం వ్యక్తం చేసింది. దర్శన క్యూలైన్లలో కొందరు ఆకతాయిలు ఈ ఫ్రాంక్ వీడియో తీశారు. తమిళనాడుకు చెందిన టీటీఎఫ్ వాసన్ తన మిత్రులతో కలిసి శ్రీవారి దర్శనానికి వచ్చాడు. ఈ క్రమంలో క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులతో తాళాలు తీస్తున్నట్లు ఫ్రాంక్ వీడియో తీశాడు. అతను నారాయణగిరి షెడ్స్‌లోని క్యూలో కంపార్ట్‌మెంట్ తాళాలు తీసేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా నటిస్తూ వీడియో తీశాడు. అయితే అతను అలా చేస్తున్న సమయంలో అక్కడ ఉన్న భక్తులు... వీరిని టీటీడీ సిబ్బందిగా భావించారు. తాళాలు తీస్తున్నారేమోనని ఆశగా చూశారు. కానీ వాసన్, అతని స్నేహితులు వెకిలిగా నవ్వుతూ అక్కడి నుంచి పరుగు తీశారు. చూస్తే అది ఫ్రాంక్ వీడియో. దీనిని వారు ఇన్‌స్టాగ్రాంలో పోస్ట్ చేశారు. ఈ వీడియోపై తమిళనాడులో పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగాయి. ఈ విషయం టీటీడీ దృష్టికి రావడంతో ఆగ్రహం వ్యక్తం చేసింది. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. టీటీడీ విజిలెన్స్ శాఖ విచారణకు ఆదేశించింది. సాధారణంగా నారాయణగిరి షెడ్స్ దాటి వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌కు ప్రవేశించే ముందే భక్తుల నుంచి సెల్ ఫోన్లు డిపాజిట్ చేయిస్తారు. నిత్యం భక్తుల గోవింద నామాలతో మారు మ్రోగే తిరుమల కంపార్ట్‌మెంట్‌లలో ఆకతాయిలు చేసిన ఫ్రాంక్ వీడియోపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ం

## ఇండియా తలుచుకుంటే
# రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపగలదు : అమెరికా

**మోదీ రష్యా పర్యటనపై శ్వేతసౌధం స్పందన**

**పుతిన్‌కు చెప్పి యుద్ధం ఆపించగల సామర్థ్యం ఇండియాకు ఉందని వ్యాఖ్య**

**రష్యాతో భారత్‌కు ఉన్న దగ్గరి సంబంధాలే ఇందుకు కారణమని వెల్లడి**



రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపగలిగే శక్తి భారత్‌కు ఉందని అమెరికా శ్వేతసౌధం ప్రతినిధి జాన్ పియర్ అభిప్రాయపడ్డారు. రష్యాతో భారత్‌కు ఉన్న దౌత్యసంబంధాలే ఇందుకు కారణమన్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై స్పందించిన మోదీ అమాయక చిన్నారులు ఈ యుద్ధంలో బలవడం భయానకమని, వేదన కలిగిస్తోందని రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో అన్నారు. ఉక్రెయిన్ రాజధాని కీవ్ లోని ఆసుపత్రిపై దాడి జరిగిన అనంతరం ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో స్పందించిన శ్వేత సౌధం ప్రతినిధి భారత్ తలుచుకుంటే యుద్ధం ఆపగలదని వ్యాఖ్యానించారు. కాగా, ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవలే తన రెండు రోజుల రష్యా పర్యటన ముగించుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశమయ్యారు. ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలయ్యాక ఇరు దేశాధినేతలు సమావేశం అవడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ప్రధాని మోదీని పుతిన్ తమ దేశ అత్యున్నత పౌర పురస్కారంతో సత్కరించారు. కాగా. మోదీ అధికారం చేపట్టినప్పటి నుంచీ ఇప్పటివరకూ పుతిన్‌ను 16 సార్లు కలిశారు. ఇక పుతిన్ చివరిసారిగా భారత్‌ను 2021 డిసెంబర్‌లో సందర్శించారు. ఇదిలా ఉంటే మోదీ రష్యా పర్యటన తమను నిరాశపరిచిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ అన్నారు. పర్యటన సందర్భంగా మోదీ పుతిన్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశ నాయకుడు ఓ యుద్ధ నేరగాణ్ణి ఆప్యాయంగా కౌగిలించుకోవడం శాంతి ప్రయత్నాలకు గొడ్డలి పెట్టు వంటిదని వ్యాఖ్యానించారు.

## ఈ ఆకులు వరం కన్నా ఎక్కువే..
# ఉదయాన్నే నాలుగు తింటే దెబ్బకు వ్యాధులన్నీ పరార్..

ఉరుకులు పరుగుల జీవితం.. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నో సమస్యలు వెంటాడుతున్నాయి. కావున ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం.. అయితే.. మంచి జీవనశైలి అనుసరించడం, ఆహారం తినడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.. మనం తినే ఆహారంలో ఆకుకూరల్లో మెంతికూర ఒకటి.. వాస్తవానికి మెంతులు చేదు అనిపిస్తాయి.. కానీ మెంతికూర మాత్రం రుచికరంగా ఉంటుంది. ఈ మెంతికూరలో అనేక ఔషధ గుణాలున్నాయి. మెంతిఆకులు పలు సమస్యలకు అద్భుత నివారణిగా పనిచేస్తాయి.. మెంతి కూరను రోజుకు రెండుసార్లు తీసుకుంటే, అది శరీరంలో ఉండే వ్యర్థాలన్నింటినీ బయటకు తీసి పేగులను శుభ్రపరుస్తాయి.. ఈ ఆకులో అనేక విటమిన్లు, పోషక పదార్థాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఆర్థరైటిస్ నివారణకు సహాయపడతాయి.. అయితే.. మెంతి ఆకులను ఉదయాన్నే నమిలి తినడం వల్ల శరీరానికి మేలు జరుగుతుంది. మెంతి ఆకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే పరగడుపున మెంతి ఆకులను తినడం వల్ల దీనిలోని ఔషధాలు పలు సమస్యలతో పోరాడి మంచి ఆరోగ్యాన్ని ఇస్తాయి.. అందుకే.. ఉదయాన్నే నాలుగు నుంచి కొన్ని మెంతి ఆకులను నోటిలో వేసుకుని తింటే ఈ ప్రాణాంతక వ్యాధి తొలగిపోతాయని పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉదయాన్నే మెంతి ఆకులను తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకోండి..



**మెంతి ఆకుల ప్రయోజనాలు....**

మెంతికూరలో విటమిన్ ఎ, సి, ఇ, బి-కాంప్లెక్స్, క్యాల్షియం, పొటాషియం, ప్రొటీన్, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి. క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా మన శరీరానికి పోషకాలు అందుతాయి. మెంతి ఆకుకూరలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వ్యాధులతో పోరాడుతుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో మెంతికూర నమలడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. ఇందులో ఉండే పొటాషియం, మెగ్నీషియం గుండె వేగాన్ని అదుపులో ఉంచుతాయి. ఇది గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మెంతి ఆకుకూరల్లో పీచు ఎక్కువగా ఉంటుంది. కాబట్టి దీనివల్ల జీర్ణవ్యవస్థ కూడా బాగుంటుంది. ఇది మలబద్ధకం, ఇతర జీర్ణ సంబంధిత రుగ్మతలను కూడా నివారిస్తుంది. మెంతికూరలో విటమిన్ ఎ, ఇ పుష్కలంగా ఉన్నాయి. ఇది చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది అలెర్జీలను కూడా తగ్గిస్తుంది. మెటబాలిజంను పెంచడంలో మెంతులు సహకరిస్తాయి. ఇది బరువును అదుపులో ఉంచుతుంది. దీన్ని తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. శరీరంలో శక్తిని పెంచుతుంది. మెంతులు దాని యాంటీఆక్సిడెంట్ లక్షణాల వల్ల శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడుతుంది. ఇది శరీరాన్ని డిటాక్సిఫై చేస్తుంది. ఇంకా అనేక వ్యాధులను నివారిస్తుంది. కావున ఇన్ని లాభాలున్న మెంతికూర ఆకులను ఉదయం నిద్ర లేవగానే నమిలి తినడం వల్ల శరీరానికి చాలా మంచిది.. ఇప్పటినుంచే ట్రై చేయండి..

# స్లీపర్, ఏసీ కోచ్‌లలో ప్రయాణం చేసేవారికి గుడ్ న్యూస్..!



చాలా మంది అప్పటికప్పుడు రైల్వే టికెట్స్ ని బుక్ చేసుకుంటా ఉంటారు. అయితే అప్పటికే సీట్లు బుక్ అయిపోవడం వల్ల టికెట్లు నిర్ధారణ అవ్వవు. దీంతో వెయిటింగ్ టికెట్లు మాత్రమే వస్తాయి. అయితే ఈ వెయిటింగ్ టికెట్ తో కొంతమంది స్లీపర్ కోచెస్ లో, ఏసీ బోగీల్లో ప్రయాణం చేస్తుంటారు. స్లీపర్ కోచ్ లో ప్రయాణం చేసేందుకు వెయిటింగ్ టికెట్ తీసుకున్నా గానీ ఇక నుంచి ఆ కోచెస్ లో ప్రయాణం చేయడం నేరం. తాజాగా ఇండియన్ రైల్వేస్ కీలక నిర్ణయం తీసుకుంది. వెయిటింగ్ టికెట్ తో స్లీపర్ కోచెస్ లో లేదా ఏసీ బోగీల్లో ప్రయాణం చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని ఇండియన్ రైల్వేస్ హెచ్చరించింది. టికెట్ కన్ఫర్మ్ అయిన ప్రయాణికులు మాత్రమే స్లీపర్ కోచ్ లు, ఏసీ బోగీల్లో ప్రయాణం చేయాలి. టికెట్ నిర్ధారణ కాకుండా ఏసీ కోచ్ లో గానీ, స్లీపర్ కోచ్ లో గానీ ప్రయాణం చేస్తే కఠిన చర్యలు తప్పవు. ఇండియన్ రైల్వేస్ తాజాగా కఠిన నిబంధనలను తీసుకొచ్చింది. వెయిటింగ్ టికెట్ తో ఎవరైనా గానీ స్లీపర్ కోచ్ లేదా ఏసీ కోచ్ లో ప్రయాణం చేస్తే వాళ్ళకి జరిమానా విధించి తర్వాత స్టేషన్ లోనే దించేస్తారు. వెయిటింగ్ టికెట్ తో ఏసీ కోచ్ లో ప్రయాణం చేసి దొరికితే 440 రూపాయల జరిమానా, అలానే తర్వాత స్టేషన్ నుంచి అయ్యే ఛార్జీలు కలిపి వసూలు చేస్తారు. అలానే స్లీపర్ కోచ్ లో ప్రయాణం చేస్తూ దొరికితే కనుక 250 రూపాయల జరిమానా, తర్వాత స్టేషన్ కి అయ్యే ఛార్జీ కలిపి వసూలు చేస్తారు. ఈ విషయంలో కఠినంగా తనిఖీలు ఉంటాయని ఇండియన్ రైల్వేస్ ప్రకటించింది. ఇండియన్ రైల్వేస్ తీసుకున్న ఈ నిర్ణయంతో స్లీపర్ కోచ్ లు, ఏసీ బోగీల్లో ప్రయాణం చేసే టికెట్ కన్ఫర్మ్ అయిన ప్రయాణికులకు మేలు చేకూరనుంది. కొంతమంది వెయిటింగ్ టికెట్ తో స్లీపర్ కోచెస్, ఏసీ బోగీల్లో ఎక్కి నానా రభస చేస్తుంటారు. మేమూ టికెట్ బుక్ చేశామంటూ చోటు ఇవ్వమని గోల చేస్తారు. ఏసీ బోగీల్లో ఇలాంటివి తక్కువే గానీ స్లీపర్ కోచెస్ లో మాత్రం ఇలాంటివి ఎక్కువగా జరుగుతుంటాయి. కాబట్టి ఇక నుంచి వెయిటింగ్ టికెట్ తో ఎవరైనా ఎక్కితే తప్పు వాళ్ళదే. టీసీకి చెప్తే వాళ్ళని తర్వాతి స్టేషన్ లో దించేస్తారు. మరి ఇండియన్ రైల్వేస్ తీసుకున్న ఈ నిర్ణయంపై మీ అభిప్రాయమేమిటో కామెంట్ చేయండి.

# 13 నెలల వ్యాలిడిటీతో కొత్త ప్లాన్ ప్రకటించిన బీఎస్ఎన్ఎల్..

- **4జీ స్పీడ్‌తో రోజుకు 2జీబీ డేటాతో పాటు రోమింగ్ కూడా ఉచితం**
- **త్వరలోనే దేశవ్యాప్తంగా ప్రారంభించబోతున్న బీఎస్ఎన్ఎల్**

ప్రభుత్వరంగ టెలికం ఆపరేటర్ బీఎస్ఎన్ఎల్ త్వరలోనే దేశవ్యాప్తంగా 4జీ సేవలను అందుబాటులోకి తీసుకురాబోతోంది. ఈ మేరకు నెట్‌వర్క్ అప్‌గ్రేడ్‌కు సంబంధించిన పనులను కంపెనీ చక్కబెడుతోంది. అయితే 4జీ సేవల ప్రారంభానికి ముందే అదిరిపోయే ఆఫర్‌ను బీఎస్ఎన్ఎల్ ప్రకటించింది. 13 నెలల వ్యాలిడిటీతో (395 రోజులు) తీసుకొచ్చిన ఈ ప్లాన్ ధర రూ. 2,399గా ఉంది. నెలకు రూ.200 కంటే తక్కువే పడుతున్న ఈ ఆఫర్‌లో రోజుకు 2జీబీ హై-స్పీడ్ డేటా లభిస్తుంది. ఇక రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు, దేశవ్యాప్తంగా ఏ నెట్‌వర్క్‌కైనా అపరిమిత వాయిస్ కాలింగ్, ఉచిత రోమింగ్, ఇంకా అనేక విలువ ఆధారిత సేవలను యూజర్లు పొందవచ్చు. జింగ్ మ్యూజిక్, బీఎస్ఎన్ఎల్ ట్యూన్స్, హార్డీ గేమ్స్, ఛాలెంజర్ అరేనా గేమ్స్, గేమన్ ఆస్ట్రోటెల్ వంటి సర్వీసులు ఉన్నాయి.

**365 రోజుల ప్లాన్ ప్రయోజనాలు ఇవే..**

ఒక ఏడాది ప్లాన్లలో భాగంగా 365 రోజుల ప్లాన్‌ను కూడా బీఎస్ఎన్ఎల్ అందిస్తోంది. ఈ ప్లాన్‌లో రోజువారీ పరిమితి లేకుండా మొత్తం 600జీబీల డేటాను కంపెనీ అందిస్తోంది. ప్రతిరోజూ 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు, దేశవ్యాప్తంగా ఏ నెట్‌వర్క్‌కైనా అపరిమిత వాయిస్ కాలింగ్ చేసుకోవచ్చు.

**బీఎస్ఎన్ఎల్ వైపు చూస్తున్న కస్టమర్లు..**

ఇటీవల అన్ని టెలికం కంపెనీలు టారిఫ్ ప్లాన్లను భారీ పెంచాయి. దీంతో ప్రభుత్వరంగ బీఎస్ఎన్ఎల్‌కు సంబంధించిన పలు పోస్టులు సోషల్ మీడియాలో కనపడుతున్నాయి. దీంతో రేట్లు పెరిగిన నేపథ్యంలో బీఎస్ఎన్ఎల్ ప్లాన్ల వైపు కస్టమర్లు చూస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో కస్టమర్లను ఆకర్షించుకోవడమే లక్ష్యంగా మెరుగైన సేవలతో ఆకర్షణీయమైన ఆఫర్లు అందించేందుకు బీఎస్ఎన్ఎల్ సమాయత్తమవడం ఖాయమనే టాక్ వినిపిస్తోంది.




# బీటెక్ పాసైతే చాలు.. ప్రభుత్వ ఉద్యోగాలు రెడీ..



బీటెక్ పూర్తయ్యాక చాలా మంది ఐటీ సెక్టార్ లో స్థిరపడాలని చూస్తుంటారు. లక్షల్లో జీతాలు, వీకెండ్ సెలవులు, ఆహ్లాదకరమైన వాతావరణంలో వర్క్ ఉండడంతో సాఫ్ట్ వేర్ జాబ్ పై ఇంట్రెస్ట్ చూపిస్తుంటారు బీటెక్ గ్రాడ్యుయేట్స్. అయితే ఇటీవల ఐటీరంగంలో లేఆఫ్స్ అందరిని కలవరానికి గురిచేస్తున్నాయి. ఎప్పుడు జాబ్ ఊడుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నది. కొత్త రిక్రూట్ మెంట్ కూడా జరగడం లేదు. ఇలాంటి తరుణంలో బీటెక్ పాసైన వారికి కేంద్ర ప్రభుత్వ సంస్థ గుడ్ న్యూస్ అందించింది. బీటెక్ అర్హతతో పలు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ను రిలీజ్ చేసింది. ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్, ప్రధాన కార్యాలయం-గ్రాడ్యుయేట్ ఇంజినీర్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. సంబంధిత విభాగంలో ఇంజినీరింగ్ బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అప్లై చేసుకోవచ్చు. అభ్యర్థుల వయసు 30 ఏళ్లు మించకూడదు. ప్రిలిమినరీ కంప్యూటర్ బేస్డ్ ఆన్ లైన్ టెస్ట్, ఫైనల్ ఆన్ లైన్ టెస్టు, పర్సనల్ ఇంటర్వ్యూ, సర్టిఫికేషన్ వెరిఫికేషన్, మెడికల్ టెస్ట్ ఆధారంగా ఎంపిక చేస్తారు. ఈ ఉద్యోగాలకు ఎంపికైతే నెలకు 35 వేల జీతం అందుకోవచ్చు. అర్హత, ఆసక్తి ఉన్నవారు జులై 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. పూర్తి సమాచారం కోసం ఈ లింక్ పై క్లిక్ చేయండి.

**ముఖ్యమైన సమాచారం:** గ్రాడ్యుయేట్ ఇంజినీర్ అప్రెంటిస్ పోస్టులు విభాగాలు: కెమికల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఇన్ స్ట్రుమెంటేషన్, అండ్ ఎలక్ట్రానిక్స్, సివిల్., అర్హత: సంబంధిత విభాగంలో ఇంజినీరింగ్ బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి., వయోపరిమితి: అభ్యర్థుల వయసు 30 ఏళ్లు మించకూడదు. ఎంపిక విధానం: ప్రిలిమినరీ కంప్యూటర్ బేస్డ్ ఆన్ లైన్ టెస్ట్, ఫైనల్ ఆన్ లైన్ టెస్టు, పర్సనల్ ఇంటర్వ్యూ, సర్టిఫికేషన్ వెరిఫికేషన్, మెడికల్ టెస్ట్ ఆధారంగా ఎంపిక చేస్తారు. జీతం: ఈ ఉద్యోగాలకు ఎంపికైతే నెలకు రూ. 35 వేలు అందిస్తారు. దరఖాస్తు విధానం: ఆన్ లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 31-07-2024

# 1000 కోట్ల పాస్‌వర్డ్‌లు లీక్




న్యూఢిల్లీ : పాస్‌వర్డ్‌లు ఎంత సంక్లిష్టంగా పెట్టుకున్నప్పటికీ సైబర్ నేరగాళ్లు వాటిని బ్రేక్ చేస్తున్నారు. తాజాగా 1000 కోట్ల పాస్‌వర్డ్‌లను హ్యాకర్లు లీక్ చేశారని, దానికి సంబం ధించిన భారీ ఫైల్‌ను ఆన్‌లైన్‌లో పెట్టారని సెమా ఫోర్ నివేదిక తెలిపింది. ఈ వ్యవహారాన్ని అతిపెద్ద లీక్‌గా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ భారీ లీకేజీ వల్ల క్రెడెన్షియల్ స్టఫింగ్ దాడులు జరిగే ప్రమాదం ఉందని సెమాఫోర్ నివేదిక పేర్కొంది. అంటే.. హ్యాకర్లు ఒక పాస్‌వర్డ్‌ను ఉపయో గించి దానికి అనుసంధానమైన బహుళ ఖాతాల్లోకి చొరబడవచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. ఏటీ అండ్ టీ, శాంటండర్ బ్యాంక్, టికెట్‌మాస్టర్, 23 అండ్ మీ వంటి ప్లాట్‌ఫామ్‌ల వినియోగదారులపై క్రెడెన్షియల్ స్టఫింగ్ దాడులు జరిగినట్టు సైబర్ న్యూస్ తెలిపింది. 2020 నుంచి ప్రపంచవ్యాప్తంగా సైబర్ దాడులు అధికమయ్యాయని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) నివేదిక తెలియజేస్తోంది. సైబర్ దాడికి గురికాకుండా ఉండాలంటే.. బ్యాంకులు, బీమా, ఆర్థిక లావాదేవీలతో లింక్ అయిన ఖాతాలకు వేర్వేరు పాస్‌వర్డ్‌లను ఏర్పాటు చేసుకోవాలని నిపుణులు సూచించారు. ఎనిమిది నుంచి పన్నెండు అక్షరాలతో కూడిన బలమైన పాస్‌వర్డ్‌ను ఎంచుకోవాలి. అందులో కనీసం ఒక క్యాపిటల్ లెటర్, ఒక అంకె, ఒక స్పెషల్ సింబల్ ఉండేలా చూసుకోవాలని చెప్పారు. పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ షేర్ చేసుకోకూడదని, వాటిని తరచూ మారుస్తూ ఉండాలని సూచించారు.

# స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. ఈ ఉదయం మార్కెట్లు లాభాల్లోనే ప్రారంభమయ్యాయి. అయితే, ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో వెంటనే నష్టాల్లోకి జారుకున్నాయి. మధ్యాహ్నం తర్వాత కొనుగోళ్లు ఊపందు కోవడంతో నష్టాలు తగ్గుతూ వచ్చాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 27 పాయింట్లు నష్టపోయి 79,897కి పడిపోయింది. నిఫ్టీ 8 పాయింట్లు కోల్పోయి 24,315 వద్ద స్థిరపడింది.

**బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:**

ఐటీసీ (1.64%), టాటా మోటార్స్ (1.52%), ఏసియన్ పెయింట్స్ (0.93%), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (0.88%), టైటాన్ (0.84%).

**టాప్ లూజర్స్:**

బజాజ్ ఫైనాన్స్ (-1.48%), మహీంద్రా అండ్ మహీంద్రా (-1.24%), ఎన్టీపీసీ (-1.14%), నెస్లే ఇండియా (-1.05%), పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (-0.95%).



## సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ మన్మోహన్ ప్రమాణ స్వీకారం



న్యూఢిల్లీ : ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మన్మోహన్ గురువారం సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా ఆయనతో ప్రమాణం చేయించారు. సుప్రీంకోర్టు ఇతర సిట్టింగ్ జడ్జీల సమక్షంలో సుప్రీంకోర్టులో ఈ వేడుక జరిగింది. జస్టిస్ మన్మోహన్ ప్రమాణస్వీకారంతో .. సుప్రీంకోర్టులో జడ్జీల సంఖ్య 33కి చేరింది. 1962 , డిసెంబర్ 17 జన్మించిన జస్టిస్ మన్మోహన్ 1987లో ఢిల్లీ క్యాంపస్ లా సెంటర్ నుండి ఎల్ ఎల్ బి పూర్తి చేశారు. అదే ఏడాది సుప్రీంకోర్టు, ఢిల్లీ హై కోర్టులో ప్రాక్టీస్ చేస్తూ న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. 2003లో సీనియర్ న్యాయవాదిగా నియమితులైన ఆయన 2008లో ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2009లో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2023లో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా, 2024లో ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు.నవంబర్ 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ మన్మోహన్‌ను అత్యున్నత న్యాయస్థానానికి సిఫారసు చేసిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 3న కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది.

## అస్సాంలో గొడ్డు మాంసం నిషేధం



### అస్సాంలోని బిజెపి ప్రభుత్వ ప్రకటన

అస్సాం : గొడ్డు మాంసం తినడాన్ని నిషేధిస్తున్నట్లు అస్సాంలోని బిజెపి ప్రభుత్వం ప్రకటించింది. ముస్లిం ఓటర్లను ప్రభావితం చేసేందుకు రాజకీయ పార్టీలు గొడ్డు మాంసం పంపిణీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు భూపేన్ కుమార్ బోరా, ధుబ్రీ ఎంపీ రకీబుల్ హుస్సేన్‌ల ప్రకటనలను విశ్లేషించిన తర్వాత తమ మంత్రివర్గం ఈ నిర్ణయం తీసుకుందని ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ తెలిపారు. ఈ ప్రకటనతో హోటళ్లు, రెస్టారెంట్లు, పండుగలు మరియు కమ్యూనిటీ కార్యక్రమాలలో గొడ్డు మాంసం తినడం నిషేధించబడింది. మతపరమైన, సామాజిక, ఇతర ప్రజా కార్యక్రమాలలో గొడ్డు మాంసం వడ్డించబడదని తెలిపారు. అస్సాం పశుసంరక్షణ చట్టం 2021ని బలోపేతం చేయడానికి ఈ నిబంధన జోడించబడుతుందని ఆయన చెప్పారు. గొడ్డు మాంసం వినియోగాన్ని నిషేధించే రాష్ట్ర క్యాబినెట్ చర్యను ఎమ్మెల్యే, మైనారిటీ ఆధారిత ఆల్ ఇండియా యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రధాన కార్యదర్శి హాఫీజ్ రఫీకుల్ ఇస్లాం వ్యతిరేకించారు. బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ప్రజలు ఏమి తినాలో లేదా ఏమి ధరించాలో కేబినెట్ నిర్ణయించకూడదని అన్నారు. గొడ్డు మాంసం విషయంలో బీజేపీకి పొంతన లేకపోవడాన్ని ఆయన ప్రశ్నించారు. గోవా లేదా ఇతర ఈశాన్య రాష్ట్రాల్లో బిజెపి గోమాంసాన్ని నిషేధించలేదని, అస్సాంలో ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. తాము ఈ నిర్ణయాన్ని పెద్దగా పట్టించుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు.



## ప్యాకేజ్డ్ నీరు ప్రమాదకరమే !

న్యూఢిల్లీ : సీసాలలో ప్యాక్ చేసి విక్రయించే తాగునీరు, మినరల్ వాటర్ సురక్షితమైనదని భావిస్తున్నారా? అయితే మీ అభిప్రాయం సరైంది కాదని దేశీయ ఆహార నియంత్రణ సంస్థ ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ (ఎఫ్ఎస్ఎస్ఎఐ) తేల్చేసింది. ప్యాకేజ్డ్ తాగునీరు, మినరల్ వాటర్ ఈ రెండింటితోనూ ముప్పుందని స్పష్టం చేసింది. ఈ నీటిని నిరంతరం పరీక్షిస్తూ, తనిఖీలు నిర్వహిస్తూ కఠినమైన రక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపింది. ప్యాకేజ్డ్ తాగునీటికి, మినరల్ వాటర్‌కు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) సర్టిఫికేషన్ అవసరం లేకుండా అక్టోబరులో కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ తాజాగా మార్గదర్శకాలు జారీ చేసింది. ప్యాకేజ్డ్ తాగునీటిని, మినరల్ వాటర్‌ను ఉత్పత్తి చేసే వారు, ప్రాసెస్ చేసే వారు లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ పొందడానికి ముందు విధిగా తనిఖీలు చేయించుకోవాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం గత నెల 29వ తేదీ నుండే అమలులోకి వచ్చింది.



## మిర్చి రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తోంది!

అమరావతి : రాష్ట్ర ప్రభుత్వం మిర్చి రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తోందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సిఎంగా జగన్మోహన్ రెడ్డి ఉన్న ఐదేళ్ల కాలంలో మిర్చి యార్డులోని అన్ని వ్యవస్థలను నాశనం చేశారని, రానున్న మూడు మాసాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల నుంచి మిర్చి కొనుగోలు చేసే విధంగా కార్యచరణ రూపొందించాం అని చెప్పారు. మిర్చి యార్డులోని అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు. గుంటూరు మిర్చి యార్డు ఆసియాలోని అతిపెద్ద మిర్చి యార్డుగా రైతులకు సేవలు అందిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. లైసెన్స్‌లకు సంబంధించిన అంశం మీద దృష్టి సారించాము. గత ప్రభుత్వంలో అధికారం అడ్డుపెట్టుకుని లైసెన్స్‌లు ఇష్టం వచ్చినట్టుగా మంజూరు చేశారు. రవాణాకు సంబంధించిన సమస్యను పరిష్కరిస్తాం. మిర్చి యార్డులో మౌలిక సదుపాయాలు కచ్చితంగా కల్పించాలి. నగరం పెరిగిపోయింది, రద్దీ ఎక్కువగా ఉంది. మరో చోట విశాలమైన మిర్చి యార్డు ఏర్పాటుకు చర్యలు చేపట్టాం. అనువైన ప్రదేశం, స్థలం చూసి త్వరలో నూతన మిర్చి యార్డు నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేస్తాం' అని చెప్పారు.



# సంభాల్ మసీదు మితిమీరుతున్న న్యాయవ్యవస్థ



పార్లమెంటు 1991లో రూపొందించిన ప్రార్థనా స్థలాల చట్టం (ప్రత్యేక నిబంధనలు) ప్రాధాన్యతేమిటో ఇటీవల సంభవించిన సంభాల్ మసీదు ఘటనలు, అయిదుగురు ముస్లిం యువకుల మరణాలు నొక్కిచెప్పాయి. ఏదైనా ప్రార్థనా స్థలం మార్పిడి (సెక్షన్3)ని ఆ చట్టం నిషేధిస్తున్నది. 'ఏదైనా ప్రార్థనా స్థలం 1947 ఆగష్టు 15వ తేదీన మత పరంగా ఎలాంటి స్వభావం కలిగివుందో దాని కొనసాగింపు' (సెక్షన్ 8) జరగాలని చెబుతున్నది. ఏవ్యక్తి అయినా 'ఏ మత సంబంధమైన లేదా అందులో ఒక తరహాకు చెందిన ప్రార్థనా స్థలాన్ని గానీ లేదా అందులో కొంత భాగాన్ని కానీ అదే మతానికి సంబంధించిన మరో విశ్వాసానికి లేదా మరో మతానికి మార్చడం' కుదరదని చెప్పింది. రామ జన్మభూమి-బాబ్రీ మసీదు వివాదాన్ని మాత్రం ఈ చట్టం పరిధిలోకి తీసుకోకుండా మినహాయింపునిచ్చింది. 2019లో అయోధ్య వివాదంపై వెలువడిన అయిదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు కూడా ప్రార్థనా స్థలాల చట్టం చెల్లుబాటును పునరుద్ఘాటించింది. ప్రస్తుతమున్న ప్రార్థనా స్థలాలకు వ్యతిరేకంగా ఎలాంటి దావాలను స్వీకరించడానికి లేదని ప్రకటించింది. అయితే 2022 మే నెలలో సుప్రీంకోర్టు వారణాసిలోని గ్యానవాపి మసీదు సర్వేకు అనుమతినిచ్చింది. ఒక ఆలయ శిథిలాలపై ఆ మసీదు నిర్మించబడిందని జిల్లా కోర్టులో దాఖలైన ఒక పిటిషన్ పేర్కొంది. అప్పుడు సిజెఐగా వున్న చంద్రచూడ్ అధ్యక్షతనగల ధర్మాసనం సర్వేను కొనసాగించడానికి అనుమతినిచ్చింది. ఒక మత ప్రదేశం స్వభావం ఏమిటో కనుగొనడం 1991చట్టం కింద నిషేధించబడలేదని అభిప్రాయపడింది. పిపిటిషన్‌దారుడు 1947 ఆగష్టు 15వ తేదీ నాటికి ఆ ప్రార్థనా స్థలం పరిస్థితి ఏమిటో తెలుసుకోవాలను కుంటున్నారే గానీ చట్టం చెప్పిన ప్రకారం దాని స్వభా వాన్ని మార్చడం లేదా మార్పిడి చేయడం జరగాలని కోరడం లేదని కూడా కోర్టు భావించింది.

### మసీదు వివాదాల ప్రజ్వలన

సందేహాస్పదమైన ఈ తీర్పుతో ఎక్కడెక్కడ మసీదులు వున్నా వివాదాలు రగిలించేందుకు హిందూ మతతత్వ వాదులకు తలుపులు బార్లా తెరచినట్టయింది. గ్యానవాపి మసీదు సర్వే కోర్కె తర్వాత మధుర ఈద్గా మైదానంలోనూ అలాంటి కేసే రాగా జిల్లా కోర్టు సర్వేకు ఉత్తర్వునిచ్చింది. ఆ వరుసలో తర్వాత సంభాల్ వచ్చి చేరింది. 1526లో మొఘల్ యుగంలో నిర్మించిన ఈ మసీదుపై విష్ణుశంకర్ జైన్ అనే ఒక న్యాయవాది అభ్యర్థనపై నవంబరు 19న జిల్లా కోర్టు సర్వేకు అనుమతినిచ్చింది. అంతకు ముందు మధుర, వారణాసిలపై జిల్లా కోర్టులో పిటిషన్లు వేసింది కూడా ఈయనే. ఆ మసీదు రక్షిత కట్టడంగా వున్నప్పటికీ ఆ దరఖాస్తుకు వెంటనే అనుమతి లభించింది. దిగ్భ్రాంతి కలిగించేంత వేగంతో కోర్టు న్యాయవాదుల కమిటీని ఏర్పాటు చేసి ఆ రోజే సర్వే చేయాలని చెప్పింది. నవంబరు 29న సర్వే నివేదిక ఇవ్వాలన్నది. మసీదు కమిటీ వాదన సరిగా వినిపించడానికి కూడా సమయం ఇవ్వలేదు. మసీదు కమిటీ పూర్తి సహకారంతో సర్వే పూర్తయింది. అయితే నవంబరు 24న మరోసారి సర్వే చేయాలని సర్వేబృందం అక్కడకు చేరుకుంది. అయితే ఈసారి వారితో పాటు పోలీసులేగాక 'జై శ్రీరాం' అని నినాదాలిస్తూ భారీ జన సమూహం కూడా వచ్చింది. ముస్లింలు కూడా సమీకృతులయ్యారు. కొద్ది సేపట్లోనే పరిస్థితి అదుపు తప్పిపోయింది. రాళ్లు రువ్వడం లాఠీచార్జి, బాష్పవాయు ప్రయోగం కాల్పుల దాకా వెళ్లింది. తుపాకి తూటాలు తగిలి ముగ్గురు ముస్లిం యువకులు కాల్పుల్లో చనిపోగా మరో ఇద్దరు తర్వాత గాయాలతో మరణించారు. స్థానిక సమాజ్‌వాది పార్టీ ఎంపీ, ఆయన కుమారుడు అల్లర్లు, హింసాకాండ రెచ్చగొట్టారంటూ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి కోర్టుకు సమర్పించారు.ఉత్తర ప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంలో ఏదో ఒక సాకుతో ముస్లింలపై దాడికి దిగడం పూర్తి స్థాయిలో సాగిపోతున్నది. కొద్ది వారాల కిందట బరైచ్‌లో జరిగిన మత హింసాకాండ ముస్లింలపై నిర్బంధానికి దారితీసింది. డజన్లకొద్ది ముస్లిం పురుషులను అరెస్టు చేశారు. హిందూత్వ సంస్థలు అనేక మసీదులను టార్గెట్ చేసుకుని లీగల్ వివాదాలను ప్రారంభించడానికి సిద్ధమవుతున్నాయి.

### సుప్రీంకోర్టు తక్షణ జోక్యం

సంభాల్‌లో 16వ శతాబ్ది నాటి మసీదు వివాదం రగిలించేందుకు జరిగిన ప్రయత్నాలకు నాయ వ్యవస్థ కుమ్మక్కు దోహదపడింది. యూపీలోని స్థానిక కోర్టులలో (వారణాసి, మధుర తర్వాత ఇప్పుడు సంభాల్ లో) మనం చూసింది ఒక క్రమపద్ధతిలో సాగుతున్నదే. హిందూ ఆధిక్యత నెలకొల్పడం కోసం శతాబ్దాల నాటి మసీదులను రణరంగాలుగా మార్చడం. ఇందులో అత్యంత ఆందోళనకరమైన అంశమేమంటే సాక్షాత్తూ సుప్రీంకోర్టు జస్టిస్ చంద్రచూడ్ నాయకత్వంలో అవకాశం కల్పించడం. అందుకోసం అంతకుముందు తనే అందరూ అమలు చేయాలని ఆదేశించిన చట్టాన్ని బేఖాతరు చేయడం. వినాశకరమైన ఈ పంథాను వెనక్కుకొట్టాలంటే సుప్రీంకోర్టు తక్షణం జోక్యం చేసుకోవాలి. ఒక ప్రార్థనా స్థలంలో 1947ఆగష్టు15 తర్వాత ఎలాంటి న్యాయవివాదాలకు అవకాశం లేదని చెబుతున్న ప్రార్థనా స్థలాల చట్టం శిరోధార్యతను గట్టిగా చెప్పడం జరగాలి.

# సంక్షోభాల సుడిగుండంలో పాక్



ఉగ్రవాద కార్యకలాపాలు, రాజకీయ ఘర్షణలు, మతపరమైన హింసాకాండతో దాయాది దేశం పాకిస్తాన్ అతలాకుతలమవుతోంది. మూడేళ్లుగా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన దేశాన్ని ఎలా గట్టెక్కించాలో తెలియక అధికారంలో ఉన్న సంకీర్ణ ప్రభుత్వం తలపట్టుకుంటోంది. ఒకవైపు దేశంలోని కొన్ని ప్రాంతాల్లో షియా-సున్నీల ఘర్షణలు తీవ్రతరమవుతున్నాయి. పది రోజుల క్రితం ఖైబర్ పంఖ్తూన్ ఖ్వా రాష్ట్రంలోని కుర్రంలో తలెత్తిన షియా- సున్నీ ఘర్షణలు 150 మందిని బలిగొన్నాయి. మరోవైపు బలూచిస్థాన్‌లో చైనా- పాకిస్తాన్ కారిడార్‌పై వేర్పాటువాదుల దాడులు ఉధృతమవుతున్నాయి.ఇక ఉగ్రవాదుల దాడులు ఉండనే ఉన్నాయి. గోరుచుట్టుపై రోకటిపోటులా మాజీ ప్రధాని, ఒకప్పటి క్రికెట్ స్టార్ ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పాకిస్తాన్ తెహ్రీక్- ఏ- ఇన్సాఫ్ (పిటిఐ) పార్టీ మద్దతుదారులు చీటికీమాటికీ చేపడుతున్న నిరసనలు ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గత ఏడాదిన్నరగా ఇమ్రాన్ జైలులోనే ఉన్నారు. ఆయనపై దాదాపు 150కి పైగా కేసులు విచారణలో ఉన్నాయి. వాటిలో కొన్నింటి లో నేరం నిరూపితమై గత ఏడాది మేనుంచి ఆడియాలా జైలులోనే మగ్గుతున్నారు. ఈ నేపథ్యంలో ఇమ్రాన్ జైలునుంచే ఇచ్చిన లాంగ్ మార్చ్ పిలుపునకు స్పందించిన కార్యకర్తలు దేశ రాజధాని ఇస్లామాబాద్ ముట్టడికి భారీయెత్తున తరలివచ్చారు. ఇమ్రాన్ మూడో భార్య బుష్రా బీబీ నాయకత్వంలో ఇస్లామాబాద్‌కు తరలివచ్చిన వేలాది కార్యకర్తలను అడ్డుకోవడం పోలీసులకు చేతగాకపోవడంతో ప్రభుత్వం సైన్యాన్ని రంగంలోకి దింపింది. ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడంతోపాటు రాజధాని నగరాన్ని షట్‌డౌన్ చేసింది. అయినా పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో సైన్యం జరిపిన కాల్పుల్లో పదిమంది వరకూ పిటిఐ కార్యకర్తలు మరణించారు. వందలాదిమంది గాయపడ్డారు. దేశ రాజధానిలో నిరసన ప్రదర్శనలు చేపట్టరాదన్న చట్టాన్ని ఉల్లంఘించినందుకు ఇమ్రాన్ దంపతులతోపాటు వందలాది కార్యకర్తలపై ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడినట్లు ప్రభుత్వం అభియోగాలు మోపడం తాజా పరిణామం. ఈ ఆరోపణలు రుజువైతే ఇప్పటికే జైలులో మగ్గుతున్న ఇమ్రాన్, ఆయన సతీమణి కటకటాలకే పరిమితమయ్యే ప్రమాదం లేకపోలేదు. పొరుగు దేశంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, పలు సందర్భాల్లో పిటిఐ భారీస్థాయిలో నిరసనలు చేపడుతూ ప్రభుత్వాన్ని చీకాకు పెడుతూనే ఉంది. పాక్ సైన్యానికి, అమెరికాకు కంటగింపుగా మారి, పదవీచ్యుతుడైన ఇమ్రాన్‌కు ఇప్పటికీ స్వదేశంలో విపరీతమైన జనాదరణ ఉంది. ఇదే ప్రస్తుత ప్రభుత్వానికి కంటిమీద నిద్ర లేకుండా చేస్తోంది. ఇమ్రాన్ జైలునుంచి బయటికొస్తే మళ్లీ అధికారాన్ని కైవసం చేసుకోవడం ఖాయమన్న భయంతో ఆయనను జైలులోనే ఉంచేందుకు ప్రభుత్వం శతవిధాలా ప్రయత్నిస్తోంది. ప్రపంచీకరణను అందిపుచ్చుకుని భారత్, చైనా, బంగ్లాదేశ్ అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తే, పాకిస్తాన్ మాత్రం ఈ రేసులో వెనుకబడింది. పదవులను కాపాడుకునేందుకు భారతదేశంపై అక్కసు వెళ్లగక్కుతూ, ఉగ్రవాదులకు అండదండలు అందిస్తూ తనకు తానే గోతులు తవ్వుకుంది. నాలుగేళ్లుగా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి విలవిల్లాడుతున్న పాకిస్తాన్‌కు రాజకీయ అస్థిరత పెనుశాపంగా పరిణమించింది. దాయాది దేశంలో ప్రజలు నిత్యావసర సరకులు సైతం దొరక్క ఆకలితో అల్లాడుతున్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అందిన చోటల్లా ప్రభుత్వం అప్పులు చేస్తోంది. గత ఏడాది దివాలాకు చేరువకావడంతో అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి మూడు బిలియన్ డాలర్ల ఆర్థిక సాయం పొంది, అప్పటికి గండం నుంచి గట్టెక్కగలిగింది. తాజాగా మరో ఏడు బిలియన్ డాలర్లకోసం దేహీఅనడంతో ఐఎంఎఫ్ అనేక షరతులు విధించింది. ఫలితంగా పాలనాపరమైన వ్యయాలను తగ్గించుకోవడంలో భాగంగా లక్షన్నర ఉద్యోగాలకు కోత పెట్టకతప్పలేదు. చివరకు మంత్రిత్వశాఖలను సైతం విలీనం చేసుకోవలసిన దుస్థితి దాపురించింది. ఈ నేపథ్యంలో ఆర్థిక పరిస్థితిని గట్టెక్కించేందుకు తంటాలు పడుతున్న ప్రభుత్వానికి ఇమ్రాన్ పార్టీ నుంచి ఎదురవుతున్న రాజకీయ నిరసనలు తలనొప్పిగా పరిణమిస్తున్నాయి. సైనిక కుట్రలకు వెరచి, ఇతర అగ్రనేతల మాదిరి దేశాన్ని వదిలి పారిపోకుండా జైలు నుంచే పోరాట పటిమ కనబరుస్తున్నందుకు ఇమ్రాన్‌ను అభినందించవలసిందే. అయితే దేశం సంక్షోభంలో కూరుకుపోయిన వేళ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసేవిధంగా కార్యకర్తలను రెచ్చగొడుతూ, అశాంతికి, అల్లర్లకు ఆజ్యం పోస్తున్నారనే విమర్శలు ఆయనపై వెల్లువెత్తుతున్నాయి. ఆర్థిక సంక్షోభంనుంచి గట్టెక్కాలన్నా, రాజకీయ అస్థిరతను చల్లార్చాలన్నా సైన్యం, ప్రభుత్వం ఒక తాటిమీదకు వచ్చి, విపక్ష పార్టీ ప్రతినిధులతో చర్చలు జరిపి, దేశం కుదుటపడేందుకు ఒక నిర్ణయానికి రావలసిన అవసరం ఎంతైనా ఉంది.

# ట్రంప్ దూకుడు మళ్లీ మొదలు!



సరిగ్గా నెల రోజుల క్రితం అమెరికా అధ్యక్షుడిగా మరొకసారి గెలిచిన డొనాల్డ్ ట్రంప్, ఇంకా పదవీ బాధ్యతలు చేపట్టక ముందే తన దూకుడుతనాన్ని, దుందుడుకు స్వభావాన్నీ ప్రదర్శిస్తున్నారు. ఆయన అధికార పగ్గాలు స్వీకరించడానికి ఇంకా నెలా పదిహేను రోజుల సమయం ఉంది. అప్పటి దాకా ఓపిక పట్టలేకపోతున్న ట్రంప్, రోజుకో వివాదాస్పద ప్రకటన చేస్తూ, వార్తల్లో వ్యక్తిగా నిలుస్తున్నారు. తొలిసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ట్రంప్ అనేక వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నారు. అధ్యక్షుడిగానే కాదు, వ్యక్తిగానూ అనేక వివాదాలకు కేంద్రబిందువుగా మారారు. ఆర్థిక లావాదేవీల్లో అక్రమాలకు పాల్పడ్డారని, ఒక పోర్న్ నటితో అక్రమ సంబంధం నెరిపారని ఆయనపై అభియోగాలు వచ్చాయి. వీటిలో కొన్ని న్యాయస్థానాలలో రుజువయ్యాయి కూడా. అయినా ట్రంప్‌ను ఎన్నుకోవడంలో అమెరికన్లకు ఇవేవీ అడ్డురాలేదు. ప్రజలు తననుంచి ఏం ఆశిస్తున్నారో స్పష్టమైన నేపథ్యంలో జనవరిలో అధ్యక్ష బాధ్యతలు చేపట్టవలసి ఉండగా ఈలోగానే ట్రంప్ తన నిర్ణయాలను అమలు చేయడం మొదలు పెట్టినట్లు తాజా పరిణామాలను చూస్తే అర్థమవుతుంది. తాను అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తొలి రోజునే చైనా, మెక్సికో, కెనడాల నుంచి దిగుమతయ్యే వస్తువులపై కొత్త సుంకాలను విధిస్తానంటూ ప్రకటించి, తనదైన తెంపరి తనాన్ని ప్రదర్శించారు. అమెరికాలో వేలాది మంది మరణానికి కారణమవుతున్న ఫెంటానిల్ డ్రగ్‌ను ఆయా దేశాలు అక్రమంగా తమ దేశంలోకి డంప్ చేస్తున్నాయనే అక్కసుతో ట్రంప్ చేసిన ఈ హెచ్చరికను సానుభూతితో అర్థం చేసుకోవచ్చు. కానీ సుంకాలు విధించడం సమస్యకు పరిష్కారం అనిపించుకోదు. అమెరికా నుంచి దిగుమతయ్యే వస్తువులపై చైనా అండ్ కో కూడా సుంకాలు విధిస్తాయన్న సంగతిని ట్రంప్ విస్మరించడమే విచిత్రం. తాజాగా హమాస్ ఉగ్రవాద సంస్థకు ఆయన చేసిన హెచ్చరిక కూడా ఈ కోవకు చెందినదే. జనవరి 20న తాను బాధ్యతలు స్వీకరించేలోగా బందీలను విడచిపెట్టకపోతే నరకం చూపిస్తానంటూ ఆయన చేసిన హెచ్చరిక పిల్లి శాపానికి ఉట్టి తెగదనే సామెతను గుర్తుకు తెస్తోంది. పద్నాలుగు నెలలుగా కొనసాగుతున్న ఇజ్రాయెల్- హమాస్ యుద్ధానికి తెరదించేందుకు బైడెన్ నాయకత్వంలోని అమెరికా, ఖతార్, ఈజిప్టు దేశాలు చేస్తున్న సంధి ప్రయత్నాలు ఇప్పటికీ ఓ కొలిక్కి రాలేదు. ఉగ్రవాదుల ఏరివేత పేరిట అటు గాజా, ఇటు లెబనాన్‌పై దాడులకు తెగబడుతూ వేలాది అమాయక జనం ప్రాణాలను బలిగొంటున్న ఇజ్రాయెల్‌ను ఒక్క మాట అనకుండా హమాస్‌కు మాత్రమే హెచ్చరికలు జారీ చేయడంలో ట్రంప్ ఏకపక్ష వైఖరి అర్థమవుతోంది. తాను హెచ్చరించినంత మాత్రాన హమాస్ ఉగ్రవాదులు భయపడిపోయి బందీలను వదిలిపెడతారనుకోవడం భ్రమ మాత్రమే. బ్రిక్స్ దేశాలపైనా ట్రంప్ తన అక్కసు వెళ్లగక్కారు. రష్యాలోని కజాన్ వేదికగా రెండు నెలల క్రితం బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరిగిన నేపథ్యంలో ఉమ్మడి కరెన్సీ రూపొందించడంపై బ్రిక్స్ సభ్యత్వ దేశాలు దృష్టి సారించాలంటూ రష్యా అధినేత ఇచ్చిన పిలుపు ట్రంప్ ఆగ్రహానికి కారణమైంది. డాలర్‌ను కాదని బ్రిక్స్ దేశాలు ఉమ్మడి కరెన్సీని రూపొందించాలనుకుంటే ఆయా దేశాలపై వంద శాతం సుంకం విధిస్తామంటూ హెచ్చరికలు జారీ చేశారు. పుతిన్ పిలుపునిచ్చినంత మాత్రాన ఇప్పటికిప్పుడే బ్రిక్స్ దేశాలు ఉమ్మడి కరెన్సీని రూపొందిస్తాయనుకోవడం హాస్యాస్పదం. బ్రిక్స్‌లో సభ్యత్వ దేశాలుగా ఉన్న చైనా- భారత్‌ల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. ఈ రెండింటి మధ్యా వ్యూహాత్మకంగా ఎన్నో విభేదాలు ఉన్న నేపథ్యంలో ఉమ్మడి కరెన్సీకి ఒకే తాటిపైకి వచ్చే అవకాశాలు ఎంతమాత్రం లేవు. పైపెచ్చు అమెరికా -భారత్‌ల మధ్య పటిష్టమైన స్నేహ సంబంధాలు నెలకొన్న ప్రస్తుత తరుణంలో ఉమ్మడి కరెన్సీకి తలొగ్గి, అగ్రరాజ్యంతో భారత్ ఏరికోరి విభేదాలు కొనితెచ్చుకుంటుందనుకోవడం అవివేకం. మరొక విషయం ఏమంటే బ్రిక్స్ దేశాలు ఉమ్మడి కరెన్సీని రూపొందించుకుంటే చైనా, రష్యాల ఆధిపత్యం పెరిగే ప్రమాదం ఉంటుంది. ఇది భారత్‌కు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాబోదు. ఇవన్నీ గమనించకుండా, ఏమాత్రం ఆలోచించకుండా లేడికి లేచిందే పరుగన్నట్లు ఏది తోస్తే అది మాట్లాడటం అగ్రరాజ్యం అధ్యక్షుడికి శోభించదనే విషయాన్ని గుర్తెరగాలి. ముందూవెనకా ఆలోచించకుండా మాట్లాడటం వల్ల ఆయన చేతల మనిషిగా కాక, మాటల మనిషిగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. అధ్యక్ష హోదాలో తాను తీసుకునే నిర్ణయాలు కేవలం అమెరికాకే కాకుండా, పరోక్షంగా అనేక దేశాలను ప్రభావితం చేస్తాయనే వివేచనతో ముందడుగు వేస్తే, అమెరికాకే కాకుండా ప్రపంచదేశాలకు కూడా శ్రేయోదాయకంగా ఉంటుంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com